



19 వ వసంతంలోకి ...

సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 25 నవంబర్ 2025 పేజీలు 11

## యువత భవిష్యత్తును కాపాడండి...

# డ్రగ్స్ గంజాయిని అరికట్టండి

- బంజారాహిల్స్ నూతన ఎక్సైజ్ స్టేషన్‌ను ప్రారంభించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపాలని అధికారులకు ఆదేశం
- నగరంలో పెరుగుతున్న డ్రగ్స్ కల్చర్‌ను అరికట్టడంలో కొత్త స్టేషన్ పాత్ర కీలకం

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): దేశ భవిష్యత్తుకు పునాది అయిన యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఇందుకోసం ఎక్సైజ్ శాఖ కఠిన చర్యలు చేపట్టాలని జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పిలుపునిచ్చారు.సోమవారం అమీర్‌పేట ఎక్సైజ్ స్టేషన్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన బంజారాహిల్స్ ఎక్సైజ్ స్టేషన్‌ను మేయర్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గంజాయి,

మిగతా 2లో





## క్రీడా రెజ్లింగ్ పోటీలో బంగారు పతకం సాధించిన ఎం. చరణ్‌ను

ఎం. చరణ్‌ను సత్కరించిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రెడ్‌హిల్స్‌లోని బల్దియా స్పోర్ట్స్ గ్రౌండ్స్‌లో ఆదివారం చివరి రోజున జరిగిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర స్థాయిఅండర్-17 పోటీల్లో జియాగూడకు చెందిన పోతరాజు,సంఘ సేవకుడు మల్తూమ్‌కార్ నాగేష్ గురుస్వామి కుమారుడు,కార్వాన్‌లోని పన్నీపురాలోగల ముస్తయిద్‌పురా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఎం. చరణ్ రెజ్లింగ్ పోటీల్లో తన ప్రతిభను ప్రదర్శించి ఏకంగా బంగారు మెడల్‌ను సాధించారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో రెజ్లింగ్ పోటీలో బంగారు పతాకాన్ని సాధించిన మల్తూమ్‌కార్ నాగేష్ పోతరాజు కుమారుడు ఎం. చరణ్ ప్రత్యేకంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రత్యేకంగా బంగారు పతాకాన్ని సాధించిన ఎం. చరణ్‌ను శాలువాకప్పి ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న జిల్లాకు చెందిన విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోకూడ తమ సత్తాను చాటుతుండడం ఎంతో అభినందనీయమన్నారు. రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలో బంగారు పతాకాన్ని సాధించిన ఎం. చరణ్ జాతీయ స్థాయిలో జరిగే పోటీకి ఏన్నిక కావడం ఎంతో అభినందనీయమన్నారు. హైదరాబాద్ జిల్లాలోగల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని,విద్యార్థులుకూడ క్రీడల్లోకూడా తమ ప్రతిభను కనబర్చి,బంగారు పతాకాన్ని సాధించి,హైదరాబాద్ జిల్లా,వారు చదువుతున్న పాఠశాలల పేరు,ప్రతిష్టను మరింత ఇనుమడింపజేయడమేగాక, వారి తల్లిదండ్రుల పేరునుకూడా నిలబెట్టడం ఎంతో అభినందనీయమన్నారు.

## నేటి క్యాబినెట్ సమావేశంలో జీవో 46ను ఉపసంహరించుకోవాలి

- 42 శాతం నుంచి 22 శాతానికి తగ్గించడం మోసగించడమే
- 26 నుంచి ప్రతి గ్రామంలో రిలే నిరాహార దీక్షలు
- 29 నుంచి రహదారుల దిగ్బంధం
- జస్టిస్ సుదర్శన్ రెడ్డి కమిటీ నివేదికను బయటపెట్టాలి
- పార్టీ గుర్తులు లేని ఎన్నికలకు, పార్టీ ప్రాతిపదికన రిజర్వేషన్ల
- అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లాలి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నేటి క్యాబినెట్ సమావేశంలో జీవో 46 ను ప్రభుత్వం సంహరించుకోవాలని, హైకోర్టులో కేసు నడుస్తుండగా ఆగమేఘాల మీద జీవో 46 విడుదల చేసి 42 శాతానికి బదులు 22 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించాలనుకోవడంతో బీసీ రిజర్వేషన్ల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధి బట్టబయలైందని బీసీ జేఏసీ చైర్మన్ , ఎంపీ ఆర్ కృష్ణయ్య

మిగతా 2లో

# మత్తు పానీయాలను అరికట్టాలి

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

హయత్ నగర్, మేజర్ న్యూస్: మత్తు పానీయాలను అరికట్టి, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై ఉక్కు పాదం మోపాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం హయత్ నగర్ లో కుంట్లూర్ రోడ్డులో కొత్తగా ఏర్పాటు చేసిన పెద్ద అంబర్పేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో ఆయన అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ దశరథ, సూపరింటెండెంట్ ఉజ్వల రెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కరాచారి, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నగరంనుంచి పాదయాత్రగా బయలుదేరి శబరిమలైలోని
# అయ్యప్పస్వామి సన్నిధానంలో అయ్యప్ప స్వాములు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః దివ్యజ్యోతి ఆడియో వీడియో శబరిమల మహా పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా స్వర్గీయ డి. వేణుగోపాల్ గురుస్వామి ఆశీస్సులతో మహా పాదయాత్ర అక్టోబరు,15వ తేదిన నానక్‌రాంగూడలోని శ్రీ రంగనాథస్వామి దేవాలయంనుంచి అక్టోబరు,ప్రారంభించిన మహా పాదయాత్ర ఈనెల 21వ తేదిన శబరిమలైకు చేరుకుంది. అక్కడ శ్రీఅయ్యప్పస్వామి సన్నిధానంలో స్వామివారికి అయ్యప్పస్వాములందరు ఇరుముడిని సమర్పించి తమ మొక్కుబడులను స్వామివారికి చెల్లించుకున్నారు. ఈ మహా పాదయాత్ర కార్యక్రమాన్ని నానక్‌రాంగూడకు చెందిన గురుస్వాములు ముత్యంరెడ్డి గురుస్వామి,మాణిక్‌రెడ్డి గురుస్వామి,జియాగూడకు చెందిన పెట్రోల్ రాజు గురుస్వామిల ఆధ్వర్యంలో 38రోజులుపాటు 150 మంది అయ్యప్పస్వాముల తోకల్సి బయలు దేరిన ఈ పాదయాత్ర తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,కర్ణాటక, తమిళనాడు రాష్ట్రంనుంచి కేరళ రాష్ట్రంకు చేరుకుని,శ్రీఅయ్యప్పస్వామి వారిని దర్శించుకుని తిరిగి ఆదివారం అయ్యప్ప స్వాములందరు నగరానికి చేరుకున్నారు. గురుస్వాములు ముత్యంరెడ్డి గురుస్వామి,మాణిక్‌రెడ్డి గురుస్వామి, జియాగూడ పెట్రోల్ రాజు గురుస్వామి, ప్రసాద్ గురుస్వామి, నరేందర్‌రెడ్డి గురుస్వామి, జగన్‌మోహన్ గురుస్వామి, మధుసూదన్ గురుస్వామి, జంగారెడ్డి గురుస్వామి,కృష్ణారెడ్డి గురుస్వామి, కృష్ణారెడ్డి గురుస్వామి, నల్లగండ్ల శ్రీనివాస్‌రెడ్డి గురుస్వామి,నానక్‌రాంగూడ హరీష్‌రెడ్డి గురుస్వామి,ఖానాపూర్ మహేందర్‌రెడ్డి గురుస్వామి,ఇబ్రహీంపట్నం వెంకటేష్ గురుస్వామి, కృష్ణ గురుస్వామి,అత్తాపూర్ నర్సింహ్మాచారి తదితర అయ్యప్పస్వాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెట్రోల్ రాజు గురుస్వామి మాట్లాడుతూ 38 రోజులపాటు హైదరాబాద్ నగరంనుంచి కొనసాగిన 150 మంది అయ్యప్పస్వాముల కాలి నడక యాత్రకు వివిధ ప్రాంతాల్లో తమకు స్థానికులనుంచి మంచి ఆదరణ లభించిందన్నారు. కాలినడక పాదయా త్రకు సహకరించిన అయ్యప్పస్వామి భక్తులకు,స్వాములకు పేరు,పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పెట్రోల్ రాజు "మేజర్‌న్యూస్"కు తెలిపారు.

# ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

### గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కేశవ నగర్ కాలనీలో ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సోమవారం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీ వీధుల్లో పర్యటించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని కాలనీ వాసులు కోరారు. దీనిపై వెంటనే స్పందించిన కార్పొరేటర్, అక్కడే ఉన్న అధికారులకు సూచనలు ఇచ్చి అవసరమైన నిధులు కేటాయించి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.తమ డివిజన్‌లో ప్రతి కాలనీ, బస్తీలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే తన ప్రధాన లక్ష్యమని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు. పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని డ్రైనేజీ పైప్‌లైన్ దయా పెంపు,లెవల్స్ అనుసంధానం వంటి పనులను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తామని పేర్కొన్నారు. ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కార్పొరేటర్ కోరారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ మాజీ ఉపాధ్యక్షుడు తిరుపతి, సీనియర్ నాయకులు శేఖర్, రాజు, శ్రీను, యాదయ్య, నగేష్, గోవింద్, బాబు, శ్రీశైలం, కేశవ నగర్ అధ్యక్షుడు లక్ష్మణ్, ఉపాధ్యక్షులు నరసింహ, యాదయ్య, ప్రధాన కార్యదర్శులు శివ, నాగరాజు, కుమార్, జాయింట్ సెక్రటరీ గణేష్, వీరేశ్, వెంకటేష్, వంశీధర్, ట్రెజరర్ కర్ణ, హరి బాబు, దేవరాజ్, హనుమంతు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ నవీన్, నరసింహ, పవన్, కురుమంతు, నవీన్, శివ, కార్తీక్, తరుణ్, కిట్టు, నరేష్, సురేష్, నరసింహ, బస్తీ వాసులు, జిహెచ్ఎంసి అధికారులు, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవ స్ఫూర్తిని కలిగిస్తున్న అమెరికన్ తెలుగు అసోసియేషన్






హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: అమెరికన్ తెలుగు అసోసియేషన్ వీకెండ్ సీజన్‌ను ప్రజా సేవ చేస్తూ సేవా స్ఫూర్తిని కలిగిస్తున్నది. అమెరికా, భారతదేశం అంతటా విస్తృతంగా సామాజిక, దాతృత్వ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆటా సభ్యులు మానవతా విలువలను గుర్తు చేస్తున్నారు.ఆకలితో బాధపడుతున్న వారికి ఆహారం అందించడం, అన్నార్తులకి పౌష్టికాహార భోజనం,ఆరోగ్య శిబిరాల నిర్వహణ, వృద్ధులకు సామాజిక సేవ, పోలీస్, అగ్నిమాపక విభాగాల సిబ్బంది కి విరాళాలు అందించడం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టింది. వీకెండ్ సందర్భంగా సమాజం లో దాతృత్వ భావన, పరస్పర సహకారం పెంపొందించే దిశగా ఈ కార్యక్రమాలు విశేషంగా నిలిచాయి. నవంబర్ 22న వాషింగ్టన్ డీసీలో నిర్వహి ంచిన సేవా కార్యక్రమం యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం సేవ స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచింది. పేదలు, నిరాశ్రయులకు ప్రతిరోజూ వేలాది భోజనాలు అందించే డీసీ సెంట్రల్ కిచెన్కు సహాయం చేయడానికి ఆట సభ్యులు ఏకమై, భోజనం కోసం కూరగాయలు కోయడం, వంట ప్రక్రియలో పాల్గొనడం, పౌష్టికాహార భోజనాలను ప్యాక్ చేయడం వంటి ప్రతిదశలో భాగస్వామ్యమయ్యారు. సమాజంలో బాధ్యతను పెంపొందించడంలో, ముఖ్యంగా యువతలో సేవా స్పృహ పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కలిసి కట్టుగా పనిచేయడం ద్వారా సేవా కార్యక్రమాల్లో తమ భాగస్వామ్యం ఏంటో తెలియచేసింది. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి సభ్యుడు కీలక పాత్ర పోషించగా, ఆటా నాయకత్వం అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న, త్వరలోనే జరగనున్న 19వ ఆటా కాన్ఫరెన్స్ , యూత్ కన్వెన్షన్ కోసం సన్నాహకాలు వేగవంతం చేసింది. జూలై 31 నుంచి ఆగస్టు 2 వరకు బాల్టిమోర్‌లో జరగనున్న ఈ మహాసభకు 10,000 మందికి పైగా హాజరుకానున్నట్లు అంచనా. ప్రపంచంలోని తెలుగు ప్రజలను ఒక వేదికపైకి తీసుకువస్తూ, యువతకు కొత్త అవకాశాలు, సేవా స్ఫూర్తిని కలిగించడం ఈ సమావేశ లక్ష్యం అని ఆటా అధ్యక్షులు జయంత్ చల్లా గుర్తు చేశారు.

### యువత భవిష్యత్తును కాపాడండి... డ్రగ్స్ గంజాయిని అరికట్టండి

**మొదటి పేజి తరువాయి :**డ్రగ్స్ రవాణాను పూర్తిగా అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం చట్టపరమైన చర్యలే కాకుండా, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం ద్వారానే సమాజంలో మార్పు తీసుకురాగలమని అభిప్రాయపడ్డారు. యువత పెడదారిన పడకుండా ఎక్సైజ్ యంత్రాంగం ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. అంతకుముందు స్టేషన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మేయర్‌కు ఎక్సైజ్ అధికారులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమం అనంతరం మహిళా ఎక్సైజ్ సిబ్బంది మేయర్‌ను మరియు ఉన్నతాధికారులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అనిల్ కుమార్ రెడ్డి, ఈ.ఎస్ పంచాక్షరి, ఏ.ఈ.ఎస్ శ్రీనివాసరావు, స్థానిక సీఐ బానోత్ పటేల్ మరియు ఇతర ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు..

### నేటి క్యాబినెట్ సమావేశంలో
## జీవో 46ను ఉపసంహరించుకోవాలి

- కామారెడ్డి హామీని కాంగ్రెస్ నిలుపుకోవాలి
- రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తాం
- బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య ఆగ్రహం

**మొదటి పేజి తరువాయి :**ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సోమవారం 130 కుల సంఘాలు, 45 బీసీ సంఘాలతో బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వక్లాభరణం కృష్ణ మోహన్ రావు అధ్యక్షతన బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ప్రభుత్వంపై కుల సంఘాల కార్యాచరణ పేరిట సమావేశం నిర్వహించారు. మున్నూరు కాపు నేత కొండ దేవయ్య, యాదవ సంఘం అధ్యక్షుడు మేకల రాముల యాదవ్, పద్మశాలి సంఘం రాజ్ కుమార్ ,ముదిరాజ్ సంఘం శంకర్ ముదిరాజ్, కుమ్మరి సంఘం జయంతి రావు, పెరిక సంఘం విజయకుమార్, గౌడ సంఘం అనురాధ గౌడ్, కురుమ సంఘం కౌశిక శ్రీనివాసరావు , వంశరాజు సంఘం మల్లేశం, విశ్వబ్రాహ్మణ సంఘం లాలకోట వెంకటాచారి, పూసల సంఘం కోల శ్రీనివాసరావు, ఎంబీసీ అధ్యక్షులు నిమ్మల వీరన్న ,విద్యుత్ ఉద్యోగుల సంఘం కుమారస్వామి, వెంకన్న గౌడ్, ఆర్టీసీ ఉద్యోగుల సంఘం హనుమంత ముదిరాజ్, ఉపాధ్యాయుల సంఘం కృష్ణుడు తదితరులు పాల్గొన్నారు ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ .. కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 46 రాష్ట్రంలోని రెండు కోట్ల మంది బీసీలను మోసం చేయడమే అన్నారు. హైకోర్టులో కేసు నడుస్తుండగా రిజర్వేషన్లను తగ్గిస్తూ జీవో ఎలా జారీ చేస్తారని ప్రశ్నించారు. బీహార్ ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్ నిజరూపం బట్టబయలైందని ఆగ్రహించారు. పార్టీ గుర్తులు లేని ఎన్నికలకు పార్టీల పరంగా రిజర్వేషన్లు ఎలా ఇస్తారని నిలదీశారు. కేంద్ర నిధుల పేరిట హడావుడిగా ఎన్నికలు జరపడం.. బీసీలను వంచించడమే అవుతుందని చెప్పారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్ లో 4 ఏళ్లుగా స్థానిక సంస్థ ఎన్నికలు వాయిదా పడుతున్నాయని గుర్తు చేశారు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలనుకోవడం నయవంచనినని అన్నారు. ఇండియా కూటమికి పార్లమెంటులో 240 మంది ఎంపీలు ఉన్న ఏనాడు పార్లమెంటులో రిజర్వేషన్ల ప్రస్తావన తేలేదని అన్నారు. బీహార్ లో ఓటు చోరీ పేరిట నెల రోజులు పార్లమెంటును స్తంభింప చేసిన కాంగ్రెస్, బీసీల కోసం ఎందుకు చేయదని ప్రశ్నించారు. ఈనెల 26 నుంచి ప్రతి గ్రామంలో రిలే నిరాహార దీక్షలు, 29 నుండి రహదారుల దిగ్బంధం చేయాలని పిలుపునిచ్చారు. అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల ఇండ్లను ముట్టడి చేయాలని సూచించారు. దర్శకుడు శంకర్ మాట్లాడుతూ బీసీల అనైక్యతే వారి బలమవుతుందని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానున్న కాంగ్రెస్ పార్టీ మాట తప్పడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కోఆర్డినేటర్ డాక్టర్ ర్యాగ అరుణ్ కుమార్, బీసీ ఫ్రంట్ చైర్మన్ గొరిగి మల్లేష్, జిల్లపల్లి అంజి ,నీల వెంకటేశం, గుజ్జ సత్యం ,రాజేందర్, అనంతయ్య ,పగిళ్ల సతీష్, అంజలి యాదవ్, పద్మ తదితరులు పాల్గొన్నారు

### ఆలయ ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ట మహొత్సవానికి ఆహ్వానం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12 వ డివిజన్, బాలాజీ హిల్స్ కాలనీ, ఇందిరమ్మ ఫేజ్ 2 లోని శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీ లలిత త్రిపుర సుందరీ సమేత మహా మృత్యుంజయేశ్వర (మరకత లింగం) సహిత నందీశ్వర, సుబ్రహ్మణ్యస్వామి, ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ఠా మహొత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ ప్రతిష్ఠా మహొత్సవానికి మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డిని ముఖ్య అతిథిగా విచ్చేయాలని సోమవారం ఆలయ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు.

# విద్యార్థుల వివరాలను డిసెంబర్15 నాటికి పోర్టల్‌లో విద్యార్థుల వివరాలు నమోదు చేయాలి

## జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లాలో ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్నటువంటి విద్యార్థుల వివరాలను వారంలోపు సమర్పించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్స్‌పై ఏస్సీ,ఎస్టీ,బి.సి. సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డి.ఆర్.ఓ. వెంకటాచారితోకల్సి ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల వివరాలు వారంలోపు అందజేయాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. డిసెంబర్,15 నాటికి చివరి తేది కావడంతో విద్యార్థులకు సంబంధించిన కుల,ఆదాయ ధృవీకరణ పత్రాలు అందజేయడంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని రెవెన్యూ,విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. స్పెషల్ డ్రైవ్‌ను చేపట్టి ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి విద్యార్థుల వివరాలను వేగ వంతంగా సేకరించి తహసిల్దార్లకు తగిన నివేదికను అందించాలని ఆమె సూచించారు. షెడ్యూల్డ్ కులాలు,షెడ్యూల్ తెగల బాలురుకు ఐదునుంచి ఏనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సంవత్సరానికి రూ.1000ల చొప్పున,బాలికలకు సంవత్సరానికి రూ.1500ల చొప్పున చెల్లించడం జరుగుతుందన్నారు. రాజీవ్ విద్యా దీవెన పథకంకింద 9,10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సంవత్సరానికి రూ.3,500ల చొప్పున అందించడం జరుగుతుందన్నారు. 9,10వ తరగతి చదువుతున్న బి.సి.,ఈ.బి.సి., విద్యార్థులకు రూ.4,000ల చొప్పున సంవత్సరానికి స్కాలర్‌షిప్‌ను అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు కుల,ఆదాయ ధృవీకరణ,విద్యార్థి పాస్‌పోర్ట్ ఫోటో,విద్యార్థి పాస్‌బుక్,మొదటి పేజీ,ఆధార్ కార్డు జిరాక్స్‌గల ధృవీకరణ పత్రాలతో మీ సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలన్నారు. కుటుంబ వార్షిక ఆదాయం రెండు లక్షలకంటే తక్కువ ఉండాలని ఆమె తెలిపారు. ఈ పాస్ పోర్టర్‌లో రిజిస్ట్రేషన కాని పాఠశాలలు సత్వరమే రిజిస్ట్రేషన్ అవ్వాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు కె. రామకృష్ణ, పి. సాయిరాం,జిల్లా సంక్షేమ శాఖల అధికారులు ప్రవీణ్‌కుమార్,జి. ఆశన్న,కోటాజీ,డిప్యూటీ ఈ.వో.లు,డిప్యూటీ స్కూల్స్ ఆఫ్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# రేపు శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయనున్న నవీన్ యాదవ్




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం శాసనస భ్యులు వల్లాల నవీన్ యాదవ్ బుధవారం, నవంబర్ 26, 2025 ఉదయం 10 గంటలకు శాసనసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తన ఛాంబర్‌లో వల్లాల నవీన్ యాదవ్ కి ఎమ్మెల్యేగా ప్రమాణం చేయను న్నారు. ఉపఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం అధికారి కంగా శాసనసభ సభ్యుడిగా బాధ్య తలు స్వీకరించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి భూమి కేటాయించండి : హెచ్‌ఎండీఏ కమిషనర్‌ను కోరిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్ల వ్యయంతో ఆధునిక సదుపాయాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను మంజూరు చేసిన నేపథ్యంలో, పాఠశాల నిర్మాణం కోసం అవసరమైన స్థల కేటాయింపుపై ఎమ్మెల్యే గాంధీ కీలక చర్యలు చేపట్టారు.సోమవారం అమీర్‌పేట్‌లోని హెచ్‌ఎ ండిఏ కార్యాలయంలో హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ను ఎమ్మెల్యే గాంధీ మర్యాదపూర్వకంగా కలిసి కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో, పేద మధ్యతరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రాజెక్టు రూపొందిం చబడింది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గానికి అవకాశం



లభించడం ఎంతో గర్వకారణం. అడగగానే రూ.200 కోట్ల బడ్జెట్‌ను కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తన తరపున, నియోజకవర్గ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.నియో జకవర్గంలో ఆధునిక సదుపాయాలతో, అన్ని హంగులతో కూడిన ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం హెచ్‌ఎండీఏ పరిధిలో సరిపడా స్థలం అత్యవస రమని, ఆ దిశగా వెంటనే చర్యలు తీసుకోవాలని కమిషనర్ గారిని కోరినట్టు తెలిపారు. దీనికి ప్రతిస్పందించిన కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ సానుకూలంగా స్పందించడం హర్షణీయమని పేర్కొన్నారు.శేరిలింగంపల్లి విద్యారంగ అభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురా యిగా నిలుస్తుందని, ఇకపై మా నియోజకవర్గం విద్యార్థులు మెట్రో స్థాయి వసతులతో కూడిన పాఠశాలలో చదివే అవకాశాన్ని పొందబోతున్నారని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరుకు కీలకంగా వ్యవహరించిన సీఎం రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర ప్రభుత్వానికి నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే గాంధీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ పాఠశాల ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులు సైతం నాణ్యమైన, అంతర్జాతీయ ప్రమాణాల విద్యను పొందుతారని, ఇది భవిష్యత్తు తరాల విద్యాభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తుందన్నారు.

# నిత్యం వ్యాయామం చేస్తే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : నిత్యం వ్యాయామం చేస్తే, శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని బిఆర్‌ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. సోమవారం మేడ్చల్ నియోజకవర్గం కండ్ల కొయ్యలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్నాల్డ్ జిమ్ 2ను బిఆర్‌ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఉరుకుల, పరుగుల దైనందిక జీవితంలో మానసిక దృఢత్వంతో పాటు శారీరక దృఢత్వం ఎంతో అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యం వ్యాయామం చేసినట్లయితే ఆరోగ్యంగా ఉండవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మేడ్చల్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, మేడ్చల్ మండల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు అశోక్ ముదిరాజ్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు రాజేందర్, ఎక్స్ కౌన్సిలర్ కృష్ణ గౌడ్, రాజు, సుధాకర్, రాజశేఖర్ గౌడ్, గుబ్బల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ పరీక్షపై జరిగిన డి–బ్రీఫింగ్ సమావేశంలో ఐ.ఆర్.ఎస్. నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో డి.ఆర్.ఓ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాలో ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ పరీక్షలు అభ్యర్థులకు ఇబ్బందులు ,ఏలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించడం జరిగిందనిన జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ఈ నెల 16వ,18వ తేదినుంచి 23వ తేదివరకు నిర్వహించిన ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ పరీక్ష (మెయిన్)పై జరిగిన డి –బ్రీఫింగ్ సమావేశంలో రాష్ట్ర పరిశీలకులు జె. పవిత్రన్‌కుమార్ (ఐ.ఆర్.ఎస్.) నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని పరీక్ష నిర్వహణపై ఆయన సమీక్షించారు. అభ్యర్థులకు ఏలాంటి ఇబ్బందులు,ఆటంకాలు లేకంండా పరీక్షలను నిర్వహించినందుకు వెన్యూ సూపర్‌వైజర్,లోకల్ ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్,లైన్ డిపార్టుమెంట్ అధికారులను అభినందించారు. ఈ సమావేశంలో వెన్యూ సూపర్‌వైజర్ ఆర్.పి.ఎస్. విఠల్,లోకల్ ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్ కె. మహేశ్వర్,మహ్మద్ జహురుద్దీన్,డి.టి. మహ్మద్ రహీమ్‌తోపాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# న్యూ ఇయర్ వేడుకలకు ముందే డ్రగ్స్ ముఠాలపై ఎస్‌ఓటీ దాడి

## పోలీసుల అదుపులో 8 మంది డ్రగ్ పెడ్లర్లు

## హెరాయిన్, ఎండీఎంఏ, గంజాయి స్వాధీనం చేసుకున్న ఎస్‌ఓటి పోలీసులు



మాదాపూర్,మేజర్ న్యూస్ : నూతన సంవత్సర వేడుకలను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ విక్రయి ంచేందుకు యత్నిస్తున్న ముఠాలపై మాదాపూర్ ఎస్‌ఓటీ పోలీసులు దాడులు చేశారు. ఒకేసారి మూడు పోలీస్‌స్టేషన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహి ంచి, 8 మంది డ్రగ్స్ పెడ్లర్లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి భారీగా హెరాయిన్, ఎండీఎంఏ, గంజాయిని స్వాధీనం చేసుకు న్నారు.వివ రాల్లోకి వెళితే... చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోపినగర్ వద్ద బస్సులో డ్రగ్స్ తరలిస్తున్న ముఠాను పక్కా సమాచారంతో పట్టుకున్నారు. బెంగళూరు నుంచి న్యూ ఇయర్ ఈవెంట్ల కోసం డ్రగ్స్ తీసుకువస్తున్న ముగ్గురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 15 గ్రాముల ఎండీఎంఏ, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జిహెచ్‌ఎంసి వ్యాప్తంగా ప్రజావాణికి 203 విన్నపాలు



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : సోమవారం జీహెచ్‌ఎంసీ వ్యాప్తంగా నిర్వహించిన ప్రజావాణి' కి మొత్తం 203 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంకు మొత్తం 75 విన్నపాలు రాగా, జిహెచ్‌ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 128 అర్జీలు వచ్చాయి.అందులో కూకట్ పల్లి జోన్ లో 52, సికింద్రాబాద్ జోన్ 22 , శేరిలింగంపల్లి జోన్ లో 10, ఎల్బీనగర్ జోన్ 31, చార్మినార్ జోన్ లలో 10 , ఖైరతాబాద్ జోన్ లో 3 ఫిర్యాదులు అందాయి. ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను స్వీకరించిన జిహెచ్‌ఎంసి అధికారులు సత్వర పరిష్కారానికి సంబంధిత విభాగాల అధికారులకు అందజేశారు.జిహెచ్‌ఎంసి హెడ్ ఆఫీస్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆడిషన్ కమిషనర్లు రఘు ప్రసాద్, సుభద్రా దేవి,వేణుగోపాల్, సత్యనారాయణ, చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపి ఈటల రాజేందర్





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల సతీష్‌చారి సోదరుడు పడాల వెంకటేశ్వరచారి శ్రీమతి భవాని దంపతుల ప్రథమ పుత్రిక ఝాన్సి వివాహం సతీష్‌కుమార్‌తో జరిగింది. ఈ వివాహ వేడుకకు మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ హాజరై నూతన వ ధూవరులను ఆశీర్వదించారు. వివాహ వేడుకలో ఈటెల తో పాటు జడ్పిటిసి సందీప్‌రెడ్డి, అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం, రాష్ట్ర ప్రదాన కార్యదర్శి సంకోజు లింగాచారి, వర్కింగ్ ప్రసిడెంట్ గుండోజు గంగాధరచారి, మహిళా గౌరవ అధ్యక్షురాలు సావిత్రి పట్నాల, ఉపాధ్యక్షురాలు జక్కోజు కళావతి, రాష్ట్ర కార్యదర్శి వడ్ల అరుణ, శ్రీను, పడాల బ్రహ్మం, యూత్ అధ్యక్షులు కౌలె అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

### ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు మోత రోహిత్‌ను

## సన్మానించిన పాతబస్తీ కాంగ్రెస్ నేతలు




చార్మినార్, మేజర్ న్యూస్: ఏఐసీసీ ఇటీవల ప్రకటించిన డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ జాబితాలో ఖైర్తబాద్ డిస్టిక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా నియమితులైన మోత రోహిత్ ని బహదూర్పురా చార్మినార్ యాకత్పురా నియోజకవర్గాల ఇన్చార్జులు పులిపాటి రాజేష్ కుమార్, ముజీబ్ ఉల్లాహ్ షరీఫ్, కె రవిరాజ్ లు గాంధీభవన్ లో కలిసి శాలువాతో సన్మానించారు. ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ లో చాలా క్రియాశీలంగా వ్యవహరించిన మోతా రోహిత్ కి తగిన గుర్తింపు దక్కిందని పేర్కొన్నవారు ఏఐసీసీ, టీపీసీసీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

### తెలంగాణ నార్త్ ఈస్ట్ కనెక్ట్ స్పోర్ట్స్ ఫెస్టివల్ ఘనంగా ముగింపు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ ఈశాన్య రాష్ట్రాల మధ్య క్రీడా, సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించేందుకు నిర్వహించిన “తెలంగాణ నార్త్ ఈస్ట్ కనెక్ట్” మూడు రోజులపాటు ఉత్సాహభరితంగా కొనసాగి విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఎనిమిది ఈశాన్య రాష్ట్రాలకు చెందిన అర్జున, ద్రోణాచార్య, ఖేల్ రత్న అవార్డుదారులు నగరానికి రాగా, గచ్చిబౌలి స్టేడియంలో స్పోర్ట్స్ క్లినిక్స్ నిర్వహించి తెలంగాణ యువ క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. గోపీచంద్ అకాడమీలో జరిగిన బ్యాడ్మింటన్ పోటీలకు గవర్నర్ విష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. తెలంగాణ నార్త్ ఈస్ట్ జట్ల మధ్య బాయ్స్, గర్ల్స్ విభాగాల్లో ఉత్కంఠభరిత పోటీలు జరిగాయి. గచ్చిబౌలి మెయిన్ స్టేడియంలో జరిగిన ఫుట్‌బాల్ పోటీల్లో మహిళల విభాగంలో తెలంగాణ జట్టు 2, 0తో గెలుపొందగా, పురుషుల విభాగంలో ఈశాన్య జట్టు 2, 0తో విజయం సాధించింది. పోటీలను ఫుట్‌బాల్ లెజెండ్ బైచుంగ్ భూటియా ప్రారంభించారు. స్టేడియంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక విభావరి, తెలంగాణ%–%ఈశాన్య ప్రత్యేక వంటకాల ఫుడ్ స్టాళ్లు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. హైటెక్స్‌లో జరిగిన “స్పిరిట్ ఆఫ్ ద గేమ్స్ కనెక్టింగ్ తెలంగాణ అండ్ నార్త్ ఈస్ట్” చర్చాగోష్టిలో పుల్లెల గోపీచంద్, భూటియా, మీరాబాయి చాను, సరితాదేవి తదితరులు పాల్గొని రెండు ప్రాంతాల్లోని క్రీడా అవకాశాలపై మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మిజోరం ప్రభుత్వం, భూటియా, మంతు దేవనాద్, సరితాదేవి, మణిపూర్ జూడో అసోసియేషన్‌లతో కీలక ఎంఓయూలు కుదుర్చుకుంది. ఈ ఒప్పందాలు తెలంగాణ క్రీడా శిక్షణను మరింత బలోపేతం చేయనున్నాయని అధికారులు పేర్కొన్నారు. మూడు రోజులపాటు సాగిన ఈ క్రీడా ఉత్సవానికి ఈశాన్య రాష్ట్రాల ప్రతినిధులు తెలంగాణ ఆతిథ్యాన్ని అభినందించారు.

### డిసిసి నూతన అధ్యక్షుడు దీపక్ జాన్‌కు శుభాకాంక్షలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :కాంగ్రెస్ పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు తప్పక లభిస్తు ందని సికింద్రాబాద్ డీసీసీ నూతన ప్రెసిడెంట్ దీపక్ జాన్ అన్నారు. సికింద్రాబాద్ జిల్లా డీసీసీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన దీపక్ జాన్ ను భారత్ క్రిస్టియన్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షుడు బిషప్ భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దీపక్ జాన్ మాట్లాడుతూ.. నమ్మకంతో కట్టబెట్టిన పదవికి న్యాయం చేస్తానని అన్నారు . పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరిని ఆదరించాలని బిషప్ భాస్కర్ విజ్ఞప్తి చేశారు.

## పురస్కారం




మహ్మద్ అబ్దుల్లా రషీద్ కు కాళోజీ నారాయణ రావు సాహితీ పురస్కారం ప్రధానం చేశారు.ఇత్తేమాద్ ఆఫీస్ హాల్(వరంగల్)లో ఈ అవార్డు అందుకున్నారు.ఉర్దూ ఉత్సవాలు ముషాయిరా నిర్వహించారు.ఆక్సా- ఇ - సౌఘాట్ పుస్తకావిష్కరణ జరిగింది.

**: ముషీరాబాద్ామేజర్ న్యూస్**

## ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయండి



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం లోని మనసురాబాద్ డివిజన్ లో సర్వేనెంబర్ నాలుగు, ఐదు లో కొన్నేళ్లుగా గుడిసెలు వేసుకుని ఉంటున్న, వేద కాలనీలో హీరోయిన్లకు అంటున్న ఆదివాసి, ఎరుకల గిరిజనులకు ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, మినీ ఫంక్షన్ హాల్ కు స్థలం, స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని భారత ఎరుకల కులవృత్తుల అభివృద్ధి సేవా సంఘం వ్యవస్థాపకుడు కండెల వెంకటేశ్వర్లు కోరారు. ఇందులో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని ఆయన కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి వంగమ్ గంగయ్య, మారయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ‘వంశీ’ ఆత్మ డా.తెన్నేటి సుధాదేవి!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః వంశీ సంస్థల అధినేత వంశీరామరాజు సతీమణి డా.తెన్నేటి సుధాదేవి (1952–2025).‘వంశీ’ కి ఆమె ఆత్మ లాంటిది. సాహిత్య ,కళారంగాల్లో సాహిత్యానికి పెద్ద పీఠ వేసారు డా.తెన్నేటి సుధాదేవి. తెలుగు అకాడమీ లో 32 ఏళ్ళుసేవలు అందించారు ఆమె. డిప్యూటి డైరెక్టర్‌గా రిటైర్ అయ్యారు. ప్రముఖ రచయిత్రి డా.తెన్నేటిసుధాదేవి ఆదివారం సాయంత్రం అనారోగ్యంతో మరణించారు. సోమవారం నల్లకుంటలోని సుధారామరాజు నిలయనికి డా.తెన్నేటి ని చివరి చూపు చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.నగరానికి చెందిన ప్రముఖ సంస్థలు, కళాకారులు, గాయనీ గాయకులు, చిత్ర సీమకు చెందిన పలువురు హాజరయ్యారు.తెలుగు అకాడమీ ఉద్యోగులు హాజరయ్యారు. సినీనటి రోజారమణి దంపతులు,దర్శకుడు రేలంగి నర్సింహారావు,కోఠి మహిళా యూనివర్సిటీ వీసీ ప్రొ. సూర్యాధనుంజయ్,ఆచార్య టి.గౌరీశంకర్,కిన్నెర రఘురాం, రసమయి ఎంకే రాము, గాయనీ గాయకులు -వైయస్ రామకృష్ణ, అర్చన వెంకటేశ్వరరావు,శృతిలయ ఆమని, చంద్రతేజ,అమలాపురం కన్నారావు, పావని,కల్లెపల్లి మోహన్,సుధామయి యాంకర్,గాంధీ యాంకర్, దైవజ్ఞశర్మ.సమాజసేవకురాలు పద్మావతి, మానస రఘుశ్రీ, సృజనభారతి ప్రసాద్ ,తంగెళ్ళపల్లి, బడేసాహెబ్ తదితరులు హాజరయ్యారు. తెన్నేటి సుధాదేవి అంతమయాత్రలో పాల్గొని నివాళులు అర్పించారు. వంశీ అధినేత వంశీరామరాజును ఓదార్చారు.

## 27న టీవీస్వామి పుస్తకావిష్కరణ!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః శ్రీమానస ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ప్రముఖ కవి ,రచయిత తిరుమల వెంకటస్వామి(టీవీ స్వామి) రచించిన ‘చమక్కులు తళుక్కులు’పుస్తకావిష్కరణ సభ త్యాగరాయగానసభలో ఈనెల 27న సా.5గం.లకు నిర్వహిస్తున్నారు.ప్రముఖ కవి వై.రామకృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు.సి.యస్ రాంబాబు(ఆకాశవాణి),కళావీఎస్ జనార్ధనమూర్తి(త్యాగరాయగానసభ),ఉమ్మడిసింగు రాఘవరావు రఘుశ్రీ(అంకితం స్వీకర్త), డా.లలితవాణి(సాహితీవేత్త),కడియాల ప్రభాకర్ (గాయకులు),డా.అక్కిరాజు సుందర రామకృష్ణ(నటులు), జయసూర్య(సాహితీవేత్త)–అతిథులుగా హాజరవుతున్నారు.ఈమేరకు మానస ఆర్ట్ థియేటర్స్ అధ్యక్షులు బందారు పల్లి రామచంద్రరావు,కన్వీనర్ కోకా భవానిఈ మేరకు ఓ పత్రికాప్రకటనలో వివరాలను తెలిపారు.

### ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో మని మ్యాటర్స్ మైండ్సెట్ మేటర్స్ మోర్ పేరుతో ప్రత్యేక కార్యక్రమం



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో మని మ్యాటర్స్ ... మైండ్సెట్ మేటర్స్ మోర్ పేరుతో ప్రత్యేక కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశంలోని ప్రముఖ ఫైనాన్షియల్ ఎడ్యుకేటర్, ఫిన్–ఫ్లూయెన్సర్ రచనా రణడే పాల్గొని మహిళలకు ఆర్థిక సాక్షరతపై మార్గదర్శనం చేశారు.ఫైనాన్స్‌కు లింగభేదం లేదని స్పష్టం చేసిన ఆమె, “మహిళలు ఫైనాన్స్ అంటే తమ పని కాదని భావించడం తప్పు. డబ్బు నిర్వహణకు లింగం సంబంధం లేదు” అని తెలిపారు.ఆర్థికంగా ఎదగాలంటే మనస్తత్వం కీలకమని ఆమె పేర్కొంటూ, “వారెన్ బఫెట్ 92 ఏళ్ల వయసులోనూ దీర్ఘకాల పెట్టుబడులు ప్రారంభించారు. పెట్టుబడులకు వయస్సు అడ్డంకి కాదు” అని తెలిపారు.తన ప్రసంగంలో ఆమె వ్యక్తిగత ఆర్థిక ప్రణాళిక, స్టాక్ మార్కెట్ పెట్టుబడులు, మ్యూచువల్ ఫండ్స్, ఐ.పి. వో లు, దీర్ఘకాల సంపద సృష్టి వంటి పలు అంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు.కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. ఈ సందర్భంగా %ఖీూ% హైదరాబాద్ చైర్‌పర్సన్ ప్రథిభా కుందా మాట్లాడుతూ, “మహిళలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పెద్ద శక్తిగా రూపాంతరం చెందుతున్నారు. ఆర్థిక విద్య లగ్జరీ కాదుఅవసరం” అని చెప్పారు.రచనా రణడే దేశవ్యాప్తంగా కోట్ల మందికి ఆర్థిక విద్యను చేరవేసిన అరుదైన ప్రతిభామని ఆమె అభివర్ణించారు.మహిళల సాధికారత దిశగా ఎఫ్.ఎల్.ఓ హైదరాబాద్ ఈ సంవత్సరం డిజిటల్ లిటరసీ, స్టెమ్, లైవ్లీహుడ్, సేల్ఫ్ లీడర్‌షిప్, డైరెక్టర్ల ట్రైనింగ్ వంటి 23కు పైగా కార్యక్రమాలు నిర్వహించి 3,700 మందికి పైగా మహిళలకు లబ్ధి చేకూర్చిందని సంస్థ పేర్కొంది.

# ఆర్.కే.నగర్‌లో...అల్వాల్ ఆప్కారి (ఎక్సైజ్) పోలీస్ స్టేషన్ ప్రారంభం



మల్కాజిగిరి మేజర్ న్యూస్ : మల్కాజిగిరి ఆర్.కే.నగర్ లోని శ్రీ పంచమి హోటల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన అల్వాల్ ఆప్కారి (ఎక్సైజ్) పోలీస్ స్టేషన్ ను సోమవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ కొత్త ఎక్సైజ్ స్టేషన్ ప్రారంభంతో అక్రమ మద్యం రవాణా, వినియోగంలో కట్టడి సాధ్య మవుతుందని తెలిపారు. ప్రజల భద్రత, చట్టం, న్యాయ పరిరక్షణలో ఎక్సైజ్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రజలకు సేవ చేయడంలో అధికారులు సమర్థంగా వ్యవ హరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిం టెండెంట్ ముకుంద రెడ్డి, అల్వాల్%-%మల్కాజి గిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్.ఐ లు కుమార స్వామి, సంధ్యరాణి, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, కార్పొరేటర్లు మేకల సునీత, రాము యాదవ్, చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్ జేఏసీ వెంకన్న, మేకల రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# గీతంలో ఉత్సాహంగా ఎన్‌సీసీ దినోత్సవం

## - కవాతుతో ఆకట్టుకున్న క్యాడెట్లు - అదనంగా మరో 80 మంది క్యాడెట్ల మంజూరు



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం 77వ ఎన్ సీసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని దాదాపు 100 మంది క్యాడెట్లతో ఉత్సాహంగా నిర్వహించారు. 1948 లో స్థాపించిన నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్ సీసీ), భారతదేశ యువతలో క్రమశిక్షణ, నాయకత్వం, సేవ, దేశ నిర్మాణాన్ని పెంపొందిస్తున్న విషయం విదితమే. ఈ వేడుకలు క్యాడెట్ల సమావేశం, కవాతుతో ప్రారంభమయ్యాయి. తరువాత గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు జెండా ఎగురవేయగా, క్యాడెట్లు ఎన్ సీసీ ప్రతిజ్ఞ చేసి, విధి, జాతీయ విలువల పట్ల వారి నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. నిజామాబాదు లోని ఎన్ సీసీ గ్రూపు ప్రధాన కార్యాలయ గ్రూప్ కమాండర్ కల్నల్ రాజేష్ కపూర్ ఎఫ్ఎఫ్ఎఫ్ఎస్ పథకం కింద అదనంగా మరో 80 మంది క్యాడెట్లను మంజూరు చేశారని ప్రొఫెసర్ డీ.ఎస్.రావు వెల్లడించారు. దీని వలన గీతం క్యాడెట్ల సంఖ్య 160కి పెరిగి, దాదాపుగా రెట్టింపు అయిందని, ఇకమీదట పూర్తి కంపెనీగా పనిచేయడానికి వీలు కల్పిస్తుందన్నారు. సంగారెడ్డిలోని 33 (టి) బెటాలియన్ కింద పనిచేస్తున్న గీతం ఎన్ సీసీ గత ఐదేళ్లుగా శారీరక శిక్షణ శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాలలో స్థిరంగా రాణించిందని రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ తెలిపారు. యువశక్తి %-% వికసిత్ భారత్ దార్శనికతకు అనుగుణంగా బాధ్యతాయుతమైన, దేశ భక్తి, క్రమశిక్షణ తో కూడిన యువతను రూపొందించడంలో ఎన్ సీసీ కీలక పాత్ర పోషిస్తోందని ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ సీసీ అండర్ ఆఫీసర్ల సహకారం తో, కేర్ టేకింగ్ ఆఫీసర్ అజయ్ కుమార్ సమన్వయం చేశారు. వివిధ కార్యక్రమాలలో రాణించిన అత్యుత్తమ క్యాడెట్లకు జ్ఞాపికలను అందజేశారు. గీతం ఎన్ సీసీలో భాగంగా, క్యాడెట్ల ఐక్యత, గర్వాన్ని ప్రతిబింబించే గ్రూపు ఫోటో సెషన్ తో కార్యక్రమం ముగిసింది.

# గవర్నర్‌ని కలిసిన నవీన్ యాదవ్

జూబ్లీహిల్స్ మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాసనసభ్యులు వల్లాల నవీన్ యాదవ్ సోమవారామ్ రాజ్‌భవన్‌లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ని మర్యాదపూర్వకంగా కలిశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవడం తో జూబ్లీహిల్స్ నూతన శాసనసభ్యులుగా ఎన్నికైన వల్లాల నవీన్ యాదవ్ గారిని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తో పాటు బీ.సీ.జేఏసీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్, రమేష్ యాదవ్, వాసు, దీపక్, చక్రి తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ సద్వినియోగం చేసుకోండి : అమీనుద్దీన్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ గ్రేటర్ మాజీ కార్యదర్శి అమీనుద్దీన్ కోరారు. మౌలాలి డివిజన్ పరిధిలోని మోడల్ సుధా నగర్ కాలనీకి చెందిన రజాక్ తల్లి మొహర్ ఉన్ బీ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. బీఆర్ఎస్ నాయకుల సహా యంతో బాధితురాలు మెరుగైన వైద్యం కోసం సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి రిఫర్ చేశారు. దీనిని పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం మం జూరు చేశారు. సంబంధించిన చెక్ ను మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజ శేఖ ర్ రెడ్డి ఆదేశాలు మేరకు సోమవారం మౌలా లిలోని తన నివాసంలో అమీనుద్దీన్, బీఆర్ ఎస్ నాయకులతో కలిసి బాధితురాలు కుమారుడు రజాక్ కు అందజేశారు. అనం తరం అమీనుద్దీన్ మాట్లాడుతూ అనారో గ్యానికి గురైన పేదలకు 'సీఎంఆర్ఎఫ్' ఓ వరమన్నారు. మెరుగైన వైద్య చికిత్స పొంద డానికి ఇది దోహదపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారు కుమారుడు రజాక్ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ ద్వారా తనకు సహాయం చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, సహ కరించిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డికి, మౌలాలి డివిజన్ బీఆర్ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భాగ్యా నంద్ రావు, బుద్ధి నర్సింగ్ రావు, గౌలీకర్ దినేష్, నవాబ్ పాల్గొన్నారు.

# వారాసిగూడలో ఇష్టానుసారంగా నిర్మాణాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: వారాసిగూడా, బౌద్ధ నగర్‌లో ఇష్టాను సారంగా ప్రభుత్వ అనుమతులను పక్క నపెట్టి అధికారుల కళ్ళు గప్పి అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారని స్థానికులు ఫిర్యాదులు చేస్తున్నారు. వెంటనే ఈ నిర్మాణం పై తగు చర్యలు తీసు కోవాలని స్థానికులు టౌన్ ప్లానింగ్ అధికారు లను కోరు తున్నారు.

## వైదేహినగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి

# అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

### జోనల్ కమీషనర్‌కు కార్పోరేటర్ లచ్చిరెడ్డి వినతి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి కావాల్సిన నిధులు మంజూరు చేయాలని కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కోరారు. ఈ మేరకు కాలనీ అధ్యక్షుడు దామోదర్‌రెడ్డితో కలిసి జిహెచ్ఎమ్‌సి జోనల్ కమీషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. కాలనీలో పర్యటించి కాలనీలో నెలకొన్న సమస్యలను పరిశీలించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమీషనర్ త్వరలోనే దశల వారిగా కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## శారదానగర్‌లో కన్నుల పండువగా ఆంజనేయ స్వామి వారి బాల ఆలయ ప్రతిష్టా మహోత్సవం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃశారదానగర్ శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి బాల ఆలయ ప్రతిష్ట మహోత్సవం ఆగమ శాస్త్ర ప్రకారం కన్నుల పండవగా, మహదానందంగా జరిగింది. తిరుపతి వేదిక్ యూనివర్శిటి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆగమ పండితులు పిటిజి భరత్ శేఖరాచార్యుల వారి సూచనల తో వారి శిష్యులు హర్షవర్దన్, చేతన్ రాహుల్ ఆగమ పండితులు పూర్తి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటి అధ్యక్షుడు యజ్ఞ భగవాన్, ప్రధాన కార్యదర్శి సివియస్ రావు, సభ్యులు, మహిళలు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారని నిర్వాహకులు తెలిపారు. ప్రధాన ఆలయం గర్భగుడి లోపల, వెలుపల పూర్తి స్థాయిలో మరమ్మతులు, గ్రానైట్ రాయి వేయించుటకు, ఇతర మార్పులు చేయవలసి ఉన్నందున, బాల ఆలయంలో దారువుతో స్వామి ప్రతిష్ట జరిగిందని, గర్భగుడి మార్పులు పూర్తయ్యే వరకు ధ్యాన మందిరం లో ఏర్పాటు చేసిన బాల ఆలయం లోనే ప్రతి రోజు జరిగే పూజలు, అన్ని నిత్య కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమం చివరలో పండిత సత్కారం, తీర్ద ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయని నిర్వాహకులు తెలిపారు.

# భారతీయ సంస్కృతికి ప్రతీకలుగా శాస్త్రీయ, సంగీత నృత్య కళలు

## రవీంద్రభారతిలో నవ్య నాటక సమితి 50వ సంగీత నృత్య పోటీల బహుమతి ప్రదానోత్సవం











రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 24 : భారతీయ సంస్కృతికి ప్రతీకలుగా శాస్త్రీయ, సంగీత నృత్య కళలు నిలుస్తున్నాయని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య వెల్దండ నిత్యానందరావు అన్నారు. ఆరున్నర దశాబ్దాలకు పైగా ఆపారమైన సేవలందిస్తున్న ఏకైక సంస్థ నవ్య నాటక సమితి అని సంస్థ వ్యవస్థాపకులు స్వర్గీయ వేమరాజు నరసింహారావు చిరస్మరణీయులని కీర్తించారు. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సంగీత నాటక అకాడమీ సౌజన్యంతో నవ్య నాటక సమితి ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించిన 50వ అఖిల భారత సంగీత నృత్య పోటీల బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిత్యానందరావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. భారతీయ సంస్కృతిని పరిరక్షించి భావితరాలకు అందించాలని కోరారు.సభకు అధ్యక్షత వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్వ సలహాదారుడు డాక్టర్ కెవి రమణాచారి మాట్లాడుతూ.. ఉన్నతమైన ఆశయాలతో నవ్య నాటక సంస్థను స్థాపించి ఆరున్నర దశాబ్దాలకు పైగా యువ కళాకారులను ప్రోత్సహించడ%శీ% అభినందనీయమన్నారు. గత సంవత్సరాలలో పోటీలలో పాల్గొని విజేతలైన కళాకారులు నేడు లబ్ధప్రతిష్టులైన గురువులుగా దేశ విదేశాలలో మన సంస్కృతిక ఔన్నత్యా న్ని చాటడం అపూర్వమని పేర్కొన్నారు. భారత్ డైనమిక్స్ లిమిటెడ్ డైరెక్టర్ జి. గాయత్రి ప్రసాద్ మాట్లాడుతూ.. దేశ రక్షణతో పాటు సాంస్కృతిక పరిరక్షణ చాలా ముఖ్యమన్నారు. సాంప్రదాయ కళలకు తమ సంస్థ చేయూతనందిస్తుందని తెలిపారు .నవ్య నాటక సమితి అధ్యక్షులు వేమరాజు విజయకుమార్ సభకు స్వాగతం పలికిన సభలో ప్రముఖ సంగీత విద్వాంసులు డా. తాడేపల్లి లోకనాధ శర్మ, భారత్ బయోటెక్ అధికారి తాడేపల్లి శ్రీనివాస్, రాష్ట్ర ఖజానా మరియు లెక్కల శాఖ ఉప సంచాలకురాలు జి. వసుంధర, రజిత్ కుమార్ ఆకుల, కామిశెట్టి గోదాలక్ష్మి పాల్గొని పోటీల విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. సింగరాజు లక్ష్మి, నృత్య గురువులు నిష్టల సుధామాల, డాక్టర్ ఇందిరా హేమ, మధుమతి కులకర్ణి సమన్వయ కర్తలుగా వ్యవహరించారు. అనంతరం పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు.

# తెన్నేటి సుధాదేవికి అంతిమ వీడ్కోలు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 24 : అనారోగ్య కారణంతో ఆదివారం మృతి చెందిన ప్రఖ్యాత రచయిత్రి డాక్టర్ తెన్నేటి సుధాదేవి అంతిమ సంస్కారాలు అంబర్ పేట లోని శ్మశాన వాటికలో సోమవారం ముగిశాయి. పెద్ద ఎత్తున సాహితీ వేత్తలు కళాభిమానులు ఆమె పార్థివ దేహానికి నివాళి అర్పించారు. సిబిఐ న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నాగమారుతి శర్మ, ప్రముఖ సంఖ్యా శాస్త్ర నిపుణుడు దైవజ్ఞ శర్మ, నటి రోజా రమణి, దూరదర్శన్ విశ్రాంత వ్యాఖ్యాతలు డాక్టర్ వోలేటి పార్వతీశం, విజయదుర్గ తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య నిత్యానంద రావు, నటుడు ప్రదీప్, నేటి నిజం సంపాదకుడు బైస దేవదాసు, డాక్టర్ రామాకాంత రావు, హాంగ్ కాంగ్ తెలుగు సంఘం అధ్యక్షుడు జయ, గాయకులు చంద్ర తేజ్, సురేఖ, అఖిల, సాయి పావని , గానసభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి , కిమ్స్ ఫౌండర్ బొల్లినేని కృష్ణయ్య, రాష్ట్ర శాసన మండలి సభ్యులు సురభి వాణిదేవి, ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య సూర్య ధనుంజయ, రచయిత్రి డాక్టర్ కెవి కృష్ణ కుమారి, పలువురు రచయిత్రులు కవులు ఉన్నారు , ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ సభ్యులు మండలి బుధ ప్రసాద్ నటుడు రాజేంద్ర ప్రసాద్ సుబ్బ రాయ శర్మ జస్టిస్ రాధా రాణి శాసన సభ్యుడు పోచారం శ్రీనివాసరెడ్డి, శాంత బయోటెక్ అధినేత డాక్టర్ వరప్రసాద్ రెడ్డి తదితర ప్రముఖులు వంశీ రామరాజు ను ఫోన్ లో పరామర్శించి సంతాపం తెలిపారు. హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ తమ సంతాప ప్రకటనలో సాహిత్య సేవలో జీవితాన్ని అంకితం చేసిన సుధాదేవి మరణం బాధాకరమన్నారు.

# స్వామియే శరణం అయ్యప్ప : డాక్టర్ రవి శేఖర్ రెడ్డి



అల్లాపూర్, మేజర్ న్యూస్ : అయ్యప్ప స్వామి దివ్య ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని %ౌ%. శ్రీ స్వామియే శరణం అయ్యప్ప అని అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ ) జాతీయ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.వి. రవి శేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం కళ్యాణనగర్ వెంచర్ త్రీ లో ప్రశాంత్ స్వామి ఆధ్వర్యములో అరుణ్ గురు స్వామి పెద్దయెత్తున నిర్వహించిన పూజా కార్యక్రమానికి డాక్టర్ రవి శేఖర్ రెడ్డి ముఖ్య అతిథి గా హాజరైనారు. అయ్యప్ప స్వామి స్మరణతో ఆ ప్రాంతమంతా మారు మ్రోగింది. భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# 'మీనాక్షి' పుట్టినరోజు సందర్భంగా నిత్యావసర సరుకుల పంపిణీ




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరికి చెందిన సురభి వారధి ఫౌండేషన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నిత్యావసర సరు కులు పంపిణీ చేశారు.

అమెరికాకు చెందిన మీనాక్షి ఈ సేవా కార్యక్రమానికి దాతగా వ్యవహరించారని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వరరావు మాట్లాడు తూ మీనాక్షి పుట్టినరోజు సందర్భంగా ఆమె అందజేసిన ఆర్థిక సహాయంతో నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు చెప్పారు. రాణిగంజ్ లోని పోరంఫర్ స్వీట్ చిల్డ్రన్ హోమ్ లో ఉంటున్న పిల్లలకు రూ 6000 విలువ గల బియ్యం, కందిపప్పు, ఆయిల్, రవ్వ, అటుకులు, మరమరాలు తదితర కిరణా సరుకులు అందజేశామని తెలిపారు. ఆడంబరాలకు పోయి డబ్బులు వృధా చేయ కుండా, ప్రతి ఒక్కరూ తమ పుట్టిన రోజు నాడు పేదలకు ఉపయోగకరమైన ఏదైనా మంచి చేయాలన్నారు. లేదా సమా జంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న తమ లాంటి సేవా సంస్థలకు దాతలు తమ విరాళా లు పంపిస్తే, వారి పేరు మీద సత్కార్యాలు నిర్వహిస్తామని తద్వారా పేదలకు మేలు చేసిన వారవుతారన్నారు. ఈ సేవా కార్య క్రమ నిర్వహణలో తమకు సహకరించిన దాత మీనాక్షికి, సురభి వారధి ఫౌండే షన్ ఛైర్మన్ తరుపున కామేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేఖర్ తదితరు లు పాల్గొన్నారు

# మిరియాల ప్రీతం ఆధ్వర్యంలో రగ్గుల పంపిణీ



చందానగర్,మేజర్ న్యూస్ : చలికాలం ప్రారంభమై చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో జిహెచ్ఎంసి శానిటేషన్ డిపార్ట్మెంట్ సిబ్బందికి మిర్యాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత రగ్గుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ట్రస్ట్ డైరెక్టర్ మిర్యాల ప్రీతమ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చందానగర్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ విజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మిరి యాల రాఘవరావు, మిరియాల ప్రీతంకి ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. మిరి యాల రాఘవరావు మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం కృషి చేస్తున్న శానిటేషన్ డిపార్ట్మెంట్ సిబ్బంది సేవలను ప్రశంసించారు. వారికి చిన్న సహాయంగా రగ్గులు అందజేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తిబాబు, త్రినాథ్, యాదయ్య, రామాం జనేయులు, పరదేశి నాయుడు, వెంకటేశ్వరరావు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# మంచినీటి పైప్ లైన్ పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ శంకుస్థాపన



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని ముజాఫర్ అహ్మద్ నగర్ కాలనీ, శ్రీరంగపురం కాలనీలలో రూ.22 లక్షల 50 వేల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే మంచి నీటి పైపులైన్ నిర్మాణ పనులకు జలమండలి డీజీఎం నారాయణ, కాలనీల వాసులతో కలిసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మంచి నీటి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నాం అని, పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు, తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణనలోకి తీసుకొని ప్రత్యేక చొరవతో శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. అత్యవసరం ఉన్న చోట, నిత్యం మంచి నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఏ చిన్న సమస్య అయినా తన దృష్టికి వస్తే తప్పకుండా పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు మేనేజర్ సునీత, నాయకులు, కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజీ లేని పోరాటంతోనే సఫిల్ గూడ చెరువు అభివృద్ధి

▶▶ హెచ్ఎం డీఏ నుంచి చెరువు అభివృద్ధికి సంబంధించి రూ.60 కోట్ల డీపీఆర్ఎ ▶▶ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు: కార్పొరేటర్ శ్రవణ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : నేను చేసిన రాజీ లేని పోరాట ఫలితం వల్లనే సఫిల్ గూడ చెరువు అభివృద్ధికి మోక్షం లభించిం దని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ ఉర పల్లి శ్రవణ్ కుమార్ అన్నారు. సఫిల్ గూడ చెరువు అభివృద్ధిని కోరుతూ జీహెచ్ఎంసీ, హెచ్ఎం డీఏలతో పాటు ఆయా విభాగాలకు చెందిన ఉన్నతాధికారులకు పలు మార్లు విన తి పత్రాలు సమర్పించానని ఆయన చెప్పా రు. తను చేస్తున్న కృషికి కొందరు అడుగడు గు నా అడ్డంకులు సృష్టించినా వివిధ రూపా ల్లో నిరసనలు తెలిపి ఈ సమస్యను అధికా రుల దృష్టికి తీసుకుని వెళ్ళగలిగానని తెలి పారు. ఈ చెరువు స్థలాల పరిరక్షణ, గుర్రపు డెక్క తొలగింపు, చెరువు బ్యూటీఫికేషన్ పనుల కోసం ఒక వైపు తాను నిరంతరం పోరాడుతుంటే, మరో వైపు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి అడ్డుకోవడంతో చెరువు అభివృద్ధి అనేది ఎక్కడ వేసిన గొంగ ళి అక్కడే అన్న చందంగా తయారైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చెరువు అభివృద్ధి విషయంలో మరో మారు అధికా రుల నిర్లక్ష్యాన్ని ఎండకడుతూ తాను ఇటీ వల సఫిల్ గూడ చెరువులో దూకేందుకు యత్నించగా అక్కడున్న అధికారులే తనను అడ్డుకుని చెరువు అభివృద్ధికి సహకరిస్తామ ని హామీనిచ్చినట్లు ఆయన తెలిపారు. ఇటీవ ల జీహె చ్ఎంసీ గ్రేటర్ కౌన్సిల్ హాల్ ఎదుటనే చెరువుల అభివృద్ధి, ఇతర సమస్యలపైన తాను వివిధ రూపాలలో వినూత్న రీతిలో పెద్ద ఎత్తున నిరసనను వ్యక్తం చేయటం జరి గిందన్నారు. తన ఆందోళనలు, ధర్నాలు గుర్తించిన ప్రభుత్వం ఎట్టకేలకు చెరువు అభివృద్ధికి చొరవ చూపిందన్నారు. ఈ క్రమంలో హెచ్ఎండీఏ నుంచి సఫిల్ గూడ చెరువు అభివృద్ధికి సంబంధించి రూ.60 కోట్ల డీపీఆర్ఎ (డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు) తయారు చేసి, ఇరిగేషన్ డిపార్టుమెంట్ నుంచి ఎన్ ఓసీ కోరుతూ లేఖ ను రాసిందన్నారు. దీనికి



వెంటనే స్పందించి న ఇరిగేషన్ అధికారులు, మురికినీటి డైవర్ష న్ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి జీహెచ్ఎం సీ కమిషనర్ కు పంపా రని తెలిపారు. ఎట్ట కేలకు తన రాజీలేని పోరాటానికి తలొగ్గి అధికారులు చెరువుల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం సంతోషం గా ఉందని కార్పొరేటర్ ఉరపల్లి శ్రవణ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# క్యాన్సర్ అవగాహన స్క్రీనింగ్ శిబిరం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: బసవతారకం ఇండో–అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో సోమవారం క్యాన్సర్ అవగాహన, స్క్రీనింగ్ శిబిరం విస్తృతంగా నిర్వహించబడింది. ప్రజలకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించడం, అలాగే ప్రారంభ దశలోనే వివిధ రకాల క్యాన్సర్లను గుర్తించడం ఈ శిబిరం యొక్క ప్రధాన ఉద్దేశ్యం అని వైద్య బృందం తెలిపింది. ప్రతి సంవత్సరం దేశంలో లక్షకు పైగా కొత్త క్యాన్సర్ కేసులు బయటపడుతున్న నేపథ్యంలో రొమ్ము, గర్భాశయ, నోటి, నాలుక, అన్నవాహిక, కడుపు, పెద్దప్రేగు క్యాన్సర్లు అధికంగా నమోదవుతున్నాయని నిపుణులు వివరించారు. ముఖ్యంగా 30 నుండి 60 ఏళ్ల వయస్సు గల మహిళల్లో రొమ్ము మరియు గర్భాశయ క్యాన్సర్ మరింత ఎక్కువగా కనిపిస్తోందని అభిప్రాయపడ్డారు. పురుషుల్లో పొగాకు వినియోగదారుల్లో నోటి క్యాన్సర్ విస్తృతంగా ఉందని తెలిపారు. బసవతారకం ఆసుపత్రి మొబైల్ స్క్రీనింగ్ యూనిట్ ద్వారా ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్, మామోగ్రఫీ వంటి ఆధునిక పరీక్షలు నిర్వహించారు. ఈ యూనిట్ సహాయంతో నగరాలు మాత్రమే కాదు, మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు కూడా క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలు అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. శిబిరంలో మొత్తం పరీక్షలు: పురుషులు: 80, మహిళలు: 127, అల్ట్రాసౌండ్ స్కాన్లు: 50, మామోగ్రఫీలు: 10, ఎక్స్‌రేలు: 15, పాప్ స్మియర్ పరీక్షలు: 80 నిర్వహించారు. శిబిరంలో పాల్గొన్న మహిళలకు రొమ్ము క్యాన్సర్ స్వీయ పరీక్ష విధానంపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. వివాహిత మహిళలకు పాప్ స్మియర్ పరీక్షల ద్వారా గర్భాశయ క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించే అవకాశం గురించి డాక్టర్లు వివరించారు. సమాజ ఆరోగ్యం పట్ల నిబద్ధతతో బసవతారకం ఇండో%–%అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ గత 25 ఏళ్లలో 1500కు పైగా శిబిరాలను నిర్వహించి 2.53 లక్షల మందికి పైగా స్క్రీనింగ్ పరీక్షలు చేసినట్లు ఆసుపత్రి ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. సిమ్రన్ (రేడియాలజిస్ట్), డా. రేణుక (గైనికాలజిస్ట్), డా. ప్రవళిక, డా. జ్యోతి, డా. పవన్ కుమార్ రెడ్డి, డా. అయేషా బేగం (మెడికల్ ఆఫీసర్), లక్ష్మణ్, సి. రామ్ దాస్, టీ ఎస్ ఎం స్టేట్ ప్రెసిడెంట్ వెంకటస్వామి, శేఖర్, ఆశా వర్కర్స్, బసవతారకం ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో వంటలు ఎలా చేయాలి..

▶▶ మధ్యాహ్న భోజన పథకంలో సరుకులు మొత్తం ప్రభుత్వమే సరఫరా చేయాలి లిలేదా ప్రతి విద్యార్థికి మెనూ చార్జీలు రూ. 25లు చెల్లించాలి ▶▶ ఎన్నికల హామీ మేరకు కార్మికులకు రూ 10వేల వేతనాలు చెల్లించాలి ▶▶ సమస్యలు పరిష్కరించకుంటే డిసెంబర్ చివరి వారం నుండి సమ్మె ▶▶ ఏఐటీయూసీ హెచ్చరిక




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఏఐటియుసి అనుబంధం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు,రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి వంట కార్మికులు పెద్ద ఎత్తున హాజరై సోమవారం డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ కార్యాలయం ముట్టడి నిర్వహించారు. ప్రాథమిక విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ కు, డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ,తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పి ప్రేమ్ పావని, జంపాల రవీందర్లు మాట్లాడుతూ, 24 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన పథకంలో వంట కార్మికులుగా పనిచేస్తూ సొంత డబ్బులతో , నాణ్యమైన భోజనాలు వండుతూ విద్యార్థులకు అందిస్తున్న వంట కార్మికుల పరిస్థితి చాలా దారుణంగా ఉందన్నారు. పెట్టుబడి పెట్టిన డబ్బులు తొమ్మిది, 10 నెలలుగా పెండింగ్లో ఉంటే వంటలు ఎలా చేయాలి అన్నారు, దానితోపాటు ప్రభుత్వం ఇస్తున్న మెనూ చార్జీలకు, మార్కెట్లో లభిస్తున్న ధరలకు చాలా వ్యత్యాసం ఉన్నందున కార్మికులు చాలా ఇబ్బందులకు గురి కావలసి వస్తుంది అన్నారు. నెలకు మూడు వేలు మాత్రమే గౌరవ వేతనం చెల్లిస్తూ,అది కూడా నెలలకు నెలలు పెండింగ్లో ఉంటే ఎలా జీవించాలి? ఎలా పని చేయాలి అని వారు ప్రశ్నించారు. గత ప్రభుత్వం చివరిలో ప్రవేశపెట్టిన అల్పాహారం పథకం బిల్లులు,ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. 10 నెలల పెండింగ్ బిల్లులు రావాల్సి ఉంది అన్నారు. కమిషనర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తెలియపరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రూ . పదివేల వేతనాలు వెంటనే చెల్లించడానికి కార్యాచరణ ప్రారంభించాలి అన్నారు. మెనూ చార్జీలు ప్రతి విద్యార్థికి రూ. 25 చెల్లించాలి, లేదంటే గ్యాస్, కోడిగుడ్లతో, సహా సరుకులు మొత్తం ప్రభుత్వమే సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటివరకు పెండింగ్ ఉన్న ఒకటి నుండి పదవ తరగతి వరకు మొత్తం బిల్లులు మొత్తం వేతనాలు వెంటనే చెల్లించాలని పెండింగ్ బిల్లు లేకుండా సమస్యలన్నీ పరిశీలన చేసి వెంటనే అమలు చేయాలని అన్నారు ఇవన్నీ అమలు కాని పక్షంలో డిసెంబర్ చివరి వారంలో మొత్తం వంటలు బందు చేసి సమ్మెలోకి వెళ్ళవలసి ఉంటుంది అని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ, ఉపాధ్యక్షులు తోపునూరి చక్రపాణి, కుంటాల రాములు కోశాధికారి ఆది రంగారెడ్డి, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ పోలపోవు వెంకటేష్,, రామకృష్ణ, భూక్య రమేష్, కె రజిత, గడ్డం లలిత, సామల రమ, పోరెడ్డి ప్రమీల, గున్నాల రాజకుమారి, గడ్డం భారతి, కుడుముల సమ్మక్క, ప్రభావతి, జాడే నాందేవ్, వసంత, తదితరులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డైరెక్టర్కు ఇవ్వగా వారు స్పందించి వీలైనంత త్వరలో సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని యూనియన్ నేతలకు హామీ ఇవ్వడం జరిగింది.

# డీసీ గారూ...అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి : చంద్రశేఖర్

-ప్రజావాణిలో మల్కాజిగిరి డీసీ జకియా సుల్తానాకు కాంగ్రెస్ నేతల ఫిర్యాదు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : నేరేడ్ మెట్ డివిజన్ లో వెలిసిన అక్రమ నిర్మాణాలపై ఇకనైనా అధికారులు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పి.చంద్రశేఖర్ కోరారు. సోమవారం ఆయన మల్కాజిగిరి సర్కిల్ కార్యాల యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి హజరై అక్రమ నిర్మాణాలను అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మల్కాజిగిరి డీసీ జకియా సుల్తానాను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ జేజే నగర్ లోని ప్లాట్ నెంబర్ సీ–10, యాప్రాల్ లో రోడ్డు ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలపై సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. రోడ్డు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని 2024 లో.జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ నుంచి, మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు వచ్చినా టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ఇకనైనా డీసీ జకియా సుల్తానా స్పందించి, రోడ్డు అక్రమణ లపైన అలాగే డివిజన్ లో వెలిసిన అక్రమ నిర్మాణాలపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నేరేడ్ మెట్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాది, డివిజన్ జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ జాన్సన్, నాయకుడు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలిలో లగ్జరీ 'మైనస్' ఎఐ స్లిమ్మింగ్ క్లినిక్ ప్రారంభం

బంజారాహిల్స్, మేజర్ న్యూస్ : దక్షిణాదిలో మొదటిసారిగా అత్యాధునిక కృత్రిమ మేధ (AI) ఆధారిత బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్ సేవలు అందించే లగ్జరీ 'మైనస్' స్లిమ్మింగ్ క్లినిక్ గచ్చిబౌలిలో ప్రారంభమైంది. ఈ క్లినిక్‌ను కిమ్స్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ బీ భాస్కరరావు, కిమ్స్ సన్‌షైన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏవీ గురవారెడ్డి లు ఆవిష్కరించారు. ఫౌండర్ శరవన్ వెల్ జే మాట్లాడుతూ, శస్త్రచికిత్స లేకుండా, నొప్పిలేని ఆధునిక శరీర ఆకృతి సేవలను అందించడమే లక్ష్యమన్నారు. AI ఆధారిత రోబోటిక్ సోనిక్ స్లిమ్, క్రయోఫ్లాష్, కోల్డ్‌ప్లే క్రయో స్ఫియర్ 360 వంటి నాన్–ఇన్వాసివ్ చికిత్సలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. వ్యక్తిగత వెయిట్ మేనేజ్‌మెంట్, న్యూట్రిషన్ కౌన్సిలింగ్, బాడీ కాం పోజిషన్ విశ్లేషణతో కూడిన ప్రోగ్రామ్‌లు క్లయింట్లకు అందిం చనున్నారు. ప్రారంభ కార్యక్రమానికి సినీ నటి ఈషా రెబ్బా హాజరై సందడి చేశారు. అభిమానులతో ఫొటోలు దిగుతూ క్లినిక్ సేవలను అభినందించారు.



# యువత మాదకద్రవ్యాలకు బానిసలుగా మారొద్దు

● బిఆర్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ రాంరెడ్డి ● రవీంద్రభారతిలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు









రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 24 : యువత మాదకద్రవ్యాలకు బానిసలుగా మారొద్దని బిఆర్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ రాంరెడ్డి అన్నారు. నిషా కోసం గంజాయి తీసుకొని దానికి బానిసలుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బిఆర్ఆర్ ఫౌండేషన్, ద మిషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవే మన లక్ష్యం కార్యక్రమంలో భాగంగా బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా యువతకు, విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ బూడిద రామ్ రెడ్డి, ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ్ రెడ్డి మాట్లాడుతూ.. యువత డ్రగ్స్, గంజాయి, ఆన్లైన్ గేమ్, ఆన్ లైన్ బెట్టింగ్ లకు పాల్పడి ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెడువసనాలకు దూరంగా ఉండాలని యువత సన్మార్గంలో ప్రయాణించి సమాజానికి దేశానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. యువతను చైతన్య వంతులను చేస్తున్నామని తెలి పారు. ఎక్సైజ్ సీఐ ఏడుకొం డలు మాట్లాడుతూ.. యువత డ్రగ్స్ కు బానిసై కుటుంబాన్ని దూరమవు తున్నారని ఆందోళన చేశారు. ఉజ్వలమైన భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచిం చారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా తెలంగాణ గద్దర్ డ్రగ్స్ రహిత సమాజంపై రాసిన పాటను పాడి యువతలు ఉత్సాహాన్ని నింపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, మాజీ సర్పంచ్ చిలుకల యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ బూడిద నర్సింహారెడ్డి, మంగ ఐలేష్ కురుమ, సామ శ్రీనివాస్ రెడ్డి, ఎంపల్ల ఉపేందర్ రెడ్డి, మడుపు గోపాల్, వట్టిపల్లి రామ్ రెడ్డి, మడుపు వివేక్, మంత్రి శ్రీనివాస్, మంత్రి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎప్పటికీ ఎమ్మెల్యే కృష్ణారావు వెంటే

## అమృత నగర్ తండా నాయకులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఎప్పటికీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వెంటనే ఉంటామని అమృత నగర్ తండా నాయకులు పునరుద్ఘాటించారు. సోమవారం అమృత నగర్ తండా నాయకులు మాట్లాడుతూ బస్తీ సమస్యలు పరిశీలించేందుకు వచ్చిన కాంగ్రెస్ నాయకులకు బస్తీ పెద్దలుగా స్వాగతం పలికితే కాంగ్రెస్ పార్టీలోకి చేరినట్లుగా ప్రకటించడం సరికాదన్నారు. తాము గత 40 ఏళ్లుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకత్వంలో పనిచేస్తున్నామన్నారు. ఫతేనగర్ లో అమృత నగర్ తండాకు గుర్తింపును తెచ్చింది, ఇక్కడి ప్రజలకు ఎల్లవేళలా అండదండగా నిలిచింది కూకట్పల్లి ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అమృత నగర్ తండా వాసులు మాధవరం కృష్ణారావుని క్యాంపు కార్యాలయంలో కలసి ఆదివారం జరిగిన పరిణామాలను వివరించారు. అనంతరం వారు స్వచ్ఛందంగా కృష్ణారావు నాయకత్వంలో పనిచేస్తామని తాము ఎన్నటికీ బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతామని తెలిపి పార్టీ కండువాను కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ్ నాయక్, కృష్ణ నాయక్, ధర్మ నాయక్, నారాయణ నాయక్, పీటర్ నాయక్, జూల నాయక్, సత్యనారాయణ, బుద్ధా నాయక్, రవి నాయక్, పాండు నాయక్, నరియా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి : నర్సారెడ్డి భూపతి రెడ్డి

దుండిగల్ మేజర్ న్యూస్ : డి. పోచంపల్లి డబల్ బెడ్ రూమ్ సముదాయ నివాసితులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నర్సారెడ్డి భూపతి రెడ్డి భరోసా ఇచ్చారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం డి. పోచంపల్లి డబల్ బెడ్ రూమ్ సముదాయంలో నివాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను అక్కడి అసోసియేషన్ సభ్యులు మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా డబల్ బెడ్ రూమ్ నివాసితులని ఉద్దేశించి భూపతి రెడ్డి మాట్లాడుతూ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించే విధంగా ఇంచార్జ్ మినిస్టర్ శ్రీధర్ బాబుకి తెలియపరిచి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్షణంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యను పూనతాధికారులు దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి, జక్కుల మల్లేష్, రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ ఓబీసీ డిపార్ట్మెంట్ భరత్ గౌడ్, డిపోచంపల్లి డబల్ బెడ్ రూమ్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు సురేష్, జనరల్ సెక్రెటరీ నగేష్, కమిటీ సభ్యులు, నివాసితులు పాల్గొన్నారు.



# జలమండలి పర్సనల్ డైరెక్టర్‌కి సన్మానం



హైదరాబాద్ మేజర్ న్యూస్( సిటీ ప్రతినిధి)బీ జలమండలి పర్సనల్ డైరెక్టర్ గా.. ఇప్పటివరకు వివిధ హోదాలో ఎస్‌సి ఉద్యోగుల కోసం అందించిన సేవలను గుర్తింపుగా మొహమ్మద్ అబ్దుల్ ఖాదర్ ను సన్మానించారు. రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు చెన్నయ్య, తెలంగాణ స్టేట్ ప్రైవేట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు పర్సనల్ డైరెక్టర్ ఛాంబర్ లో ఆయను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎంబీ కృష్ణా యాదవ్ పాల్గొన్నారు.

# ఆర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచివచ్చి ప్రజావాణిలో అందజేసిన ఆర్జీలను సత్వరమే సంబంధిత అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు కదిరవన్ పలని,జి. ముకుందరెడ్డి,డి.ఆర్.ఓ. వెంకటాచారిలతోకల్సి ప్రజల నుంచి నేరుగా ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన ఆర్జీలను జిల్లా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించేందుకు శాఖలవారిగా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆమె సూచించారు. ఆర్జీదారులు ఒకే సమస్యపై పదే పదే రాకుండా చూడాలన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమేగా ప్రజావాణి కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రజల విన్నపాలను వెంటనే పరిష్కరించి,ప్రజావాణిపట్ల దరఖాస్తుదారులకు నమ్మకం కల్పించాలన్నారు. వికలాంగులు,వయో వృద్ధులు వాట్సాప్ నెంబర్‌ద్వారా వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సి.ఎం. ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తుల పురోగతిపై ఆమె సమీక్షించి,పెండింగ్‌లో ఉన్న ఆర్జీలపై ఏలాంటి జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టిని సారించి,సత్వరమే పరిష్కరించాలని ఆమె సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న గ్రీవెన్‌లో వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి,అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి,త్వరితగతిన పరిష్కరించి,పెండింగ్‌లో లేకుండా చూడాలని ఆమె పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 240 ఆర్జీలను స్వీకరించడం జరిగిందని,హౌజింగ్,పెన్షన్లు,రెవెన్యూ,ఇతర శాఖలకు సంబంధించిన ఆర్జీలను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పి.డి.ఆశోక్ చక్రవర్తి,హైదరాబాద్,సికింద్రాబాద్ డివిజన్ల ఆర్డీవోలు కె. రామకృష్ణ,పి. సాయిరాం,ఏస్సీ కార్పొరేషన్ ఈ.డి. రమేష్,దివ్యాంగ శాఖ ఎం.డి. రాజేందర్,ఏస్సీ,ఏస్టీ,బి.సి.,మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు ప్రవీణ్,జి.ఆశన్న,ఇలియాస్,కోటాజీ,జి.ఎం.ఇండస్ట్రీస్ పవన్‌కుమార్,జిల్లా కలెక్టరేట్ ఇన్‌ఛార్జ్ ఏ.ఓ.విజయలక్ష్మి,జిల్లా సర్వే అధికారి శ్రీరామ్‌తోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులు,ఆర్జీదారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌చార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

## పిత్తాశయం చిట్లిపోయినా అనేక వ్యాధులు ఉన్నా కేర్ వైద్యుల లాపరోస్కోపిక్ నైపుణ్యంతో 72 ఏళ్ల వృద్ధురాలికి దక్కిన ప్రాణం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మలక్ పేట కేర్ హాస్పి టల్స్‌లో నల్గొండకు చెందిన 72 ఏళ్ల వృద్ధురాలు ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్నప్పటికీ, అధిక రిస్క్ తో కూడిన లాపరోస్కోపిక్ పిత్తాశయ శస్త్రచి కిత్సను విజయ వంతంగా నిర్వ హించారు. ఉదరం కుడివైపు ఎగువన తీవ్రమైన నొప్పి హైపర్ టెన్షన్ తో అత్యవసరంగా ఆస్పత్రికి చేరుకున్న ఆమెను వైద్యులు సమయానికి చికిత్స చేసి ప్రాణాలను కాపాడారు.

మొదట ఆమెకు మరో ఆసుపత్రిలో చికిత్స అందించారు. అక్కడ పరీక్షల్లో పిత్తాశయం చిట్లి, తీవ్రమైన కాలిక్యులస్ కోలిసిస్టిటిస్ ఉన్నట్టు గుర్తించారు. వెంటనే యాంటీబయాటిక్స్ మరియు ఐనోట్రోపిక్ సపోర్ట్ ప్రారంభించారు. ఇక ఆమెకు కరోనరీ ఆర్టరీ డిసీజ్, మునుపటి స్ట్రోక్ , దీర్ఘకాలిక మూత్రపిండాల వైఫల్యం, షుగర్, హై బీపీ ఉండటం, అలాగే నిరంతర యాంటీ ప్లేట్‌లెట్ మందులు తీసుకుంటుండటం వంటి అనేక కో దీర్ఘకాలిక వ్యాధులు ఉండటంతో పరిస్థితి మరింత క్లిష్టమైంది. ఈ కారణంగా రక్తస్రావం మరియు శస్త్రచికిత్సలో సమస్యలు వచ్చే ప్రమాదం కూడా చాలా ఎక్కువగా ఉంది.ఆమె ఆరోగ్యం వేగంగా క్షీణించడంతో, మెరుగైన మరియు అధునాతన చికిత్స కోసం ఆమెను కేర్ హాస్పిటల్స్‌కు తరలించారు.

సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, రోబోటిక్ సర్జరీ విభాగం సీనియర్ కన్సల్టెంట్, హెడ్ డాక్టర్ భూపతి రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలోని బృందం లాపరోస్కోపిక్ అథెసియోలిసిస్, కోలిసిస్టెక్టమీతో పాటు పూర్తి పెరిటోనియల్ వాష్ నిర్వహించింది. శస్త్రచికిత్స సమయంలో రోగికి చాలా మొత్తంలో సంశ్లేషణలు, పై భాగంలోని సుప్రాకోలిక్ కంపార్ట్‌మెంట్‌లో చీము, గ్యాంగ్రేనస్‌గా మారిన పిత్తాశయం, అలాగే పూర్తిగా మూసుకుపోయిన కాలోట్ త్రిభుజం కనబడింది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా వైద్య బృందం వెంటనే చేసిన శస్త్రచికిత్స వల్ల తీవ్రమైన సెప్సిస్, అవయవాల పనితీరు దెబ్బతినే ప్రమాదం తప్పిపోయింది. శస్త్రచికిత్స అనంతరం రోగిలో కేవలం 24 గంటల్లోనే కోలుకునే లక్షణాలు కనిపించాయి, తర్వాత సజావుగా ఆరోగ్యవంతంగా కోలుకుంది. అనేక దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వృద్ధ రోగుల్లో ఇటువంటి కేసులను లాపరోస్కోపిక్‌గా చేయడం చాలా అరుదు. అందుకే ఈ శస్త్రచికిత్స వైద్య బృందానికి ఒక ముఖ్యమైన విజయంగా నిలిచింది.ఈ సర్జరీ గురించి, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, “ఈ కేసు చాలా సవాలుతో కూడినది. రోగి పిత్తాశయం చిట్లిపోయి, ఇంకా అనేక ఆరోగ్య సమస్యలతో చాలా అస్థిర స్థితిలో మా వద్దకు వచ్చారు. అలాంటి పరిస్థితిలో లాపరోస్కోపిక్ ఆపరేషన్ చేయాలంటే అత్యంత ఖచ్చితత్వం, జాగ్రత్తగా పని చేయడం, అలాగే వేగంగా సరైన నిర్ణయం తీసుకోవడం చాలా అవసరం. ఇక్కడ మా బృందం వెంటనే గుర్తించి ముందుగానే జోక్యం చేసుకోవడం, కనిష్ట ఇన్వాసివ్ టెక్నిక్‌లు ఉపయోగించడం, క్రిటికల్ కేర్ మరియు అనస్థీషియా బృందాలతో సమన్వయంగా పనిచేయడం వల్ల మంచి ఫలితం వచ్చింది. ముఖ్యంగా వృద్ధులు, అధిక ప్రమాదంలో ఉన్న రోగులకు లాపరోస్కోపిక్ శస్త్రచికిత్స వల్ల సమస్యలు తగ్గి, తక్కువ నొప్పితో, తక్కువ రోజుల్లోనే త్వరగా కోలుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.

ఈ సందర్భంగా మలక్‌పేట కేర్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ ఎడ్లా మాట్లాడుతూ, “ఈ విజయవంతమైన శస్త్రచికిత్స మా కేర్ హాస్పిటల్స్ లో ఉన్న ఇంటిగ్రేటెడ్ క్లినికల్ సిస్టమ్ ఎంత బలంగా పనిచేస్తుందో స్పష్టంగా చూపిస్తోంది. అత్యవసర పరిస్థితిలో ఉన్న, పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగిని కాపాడేందుకు, ఎమర్జెన్సీ ప్రతిస్పందన, డయాగ్నస్టిక్స్, శస్త్రచికిత్స నైపుణ్యం, శస్త్రచికిత్స తర్వాత క్లిష్టమైన సంరక్షణ, ఇవన్నీ ఒకే దారిలో, సజావుగా జరిగాయి. ప్రతి నిమిషం కీలకమైన ఇలాంటి అధిక ప్రమాద పరిస్థితుల్లో, సమయానికి, సురక్షితంగా మరియు ఆధునిక వైద్య సేవలను అందించడం మీద మా దృష్టి ఎప్పుడూ ఉంటుంది. క్లినికల్ ఎక్సలెన్స్‌తో పాటు జట్టు సమన్వయం, రోగి-కేంద్రీకృత సేవ, ఇవి మా బలం. ఇలాంటి విజయాలే మా నిబద్ధతను, ప్రాణాలను కాపాడాలన్న మా లక్ష్యాన్ని మరింత అర్థవంతంగా తెలియజేస్తాయని అన్నారు.మలక్‌పేటలోని కేర్ హాస్పిటల్స్ అధునాతన పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్యులు, బహుళ విభాగాల సహకారంతో లాపరోస్కోపిక్‌గా ఇలాంటి అధిక ప్రమాదకర జీర్ణశయాంతర శస్త్రచికిత్సలు చేయగల కొన్ని ముఖ్య కేంద్రాలలో ఇది ఒకటి. ప్రస్తుతం రోగి పరిస్థితి స్థిరంగా ఉంది, కోలుకుంటూ ఉన్నారు. వైద్యులు చెబుతున్నదేమిటంటే, తీవ్రంగా లేదా ఎక్కువసేపు కొనసాగే కడుపు నొప్పిని అసలు నిర్లక్ష్యం చేయొద్దు. సకాలంలో పరీక్షలు చేయించుకుంటే చీలికలు, సెప్సిస్ వంటి ప్రాణాపాయ సమస్యలను ముందే నివారించవచ్చని స్పష్టం చేశారు.

## సైబర్ భద్రత హెచ్చరిక - ఏపీకే ఫైళ్ళతో జాగ్రత్త! ఫోన్ హ్యాకింగ్, డాటా చోరీ ప్రమాదం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ, సైబర్ నేరాల ప్రమాదం కూడా అదే స్థాయిలో పెరుగుతోంది. ముఖ్యంగా మొబైల్ ఫోన్లలో వచ్చే అనుమానాస్పద ఏపీకే ఫైల్స్ విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సైబర్ భద్రతా నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఏపీకే ఫైల్స్‌తో వచ్చే ప్రమాదం:

ఎట్టి పరిస్థితులలోనూ 'ఏపీకే' అనే ఎక్స్‌టెన్షన్‌తో వచ్చే ఏ ఫైల్‌ను కూడా ఓపెన్ చేయకూడదు. ఒకవేళ పొరపాటున ఈ ఫైల్స్‌ను ఓపెన్ చేస్తే, మీ ఫోన్లోని ముఖ్యమైన వ్యక్తిగత డాటా మొత్తం చోరీకి గురయ్యే ప్రమాదం ఉంది. అంతేకాకుండా, సైబర్ నేరస్తులు మీకు తెలియకుండానే మీ ఫోన్‌ను పూర్తిగా రిమోట్‌గా ఆపరేట్ చేసే అవకాశం లభిస్తుంది. దీని ద్వారా:

మీ ఫోన్లో ఉన్న మొత్తం డాటా (ఫోటోలు, కాంటాక్టులు, మెసేజ్‌లు) దొంగిలించబడతాయి.మీ బ్యాంక్ ఖాతాలలో ఉన్న డబ్బును దొంగిలిస్తారు. ఉదాహరణకు, ఇలాంటి పేర్లతో వచ్చే ఏపీకే ఫైల్స్ పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలి:ఆర్టీఓ చలాన్.ఏపీకే ఆధార్ ఏపీకే ఫైల్ఎస్.బి.ఐ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) ఏపీకే ఫైల్పీఎం కిసాన్ (ప్రధాన మంత్రి కిసాన్) ఏపీకే ఫైల్యూనియన్ బ్యాంక్ ఏపీకే ఫైల్సీ.ఎస్.ఈ (కామన్ సర్వీస్ సెంటర్) ఏపీకే ఫైల్‌స్టేట్ బ్యాంక్ ఏపీకే ఫైల్ఈ-కేవైసీ ఏపీకే ఫైల్ఇలాంటి ఫైల్స్‌ను ఓపెన్ చేయగానే మీ ఫోన్ హ్యాక్‌కు గురవుతుంది. ఈ ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేయకుండా, వీలైనంత త్వరగా డిలీట్ చేయాలని సూచించడమైనది. పొరపాటున ఏపీకే ఫైల్ ఇన్‌స్టాల్ చేస్తే తక్షణం చేయాల్సిన చర్యలు: ఒకవేళ పొరపాటున మీరు ఏపీకే ఫైల్‌ను ఇన్‌స్టాల్ చేసుకున్నట్లయితే, వెంటనే ఈ క్రింది జాగ్రత్త చర్యలు తీసుకోవాలి.ఇంటర్నెట్ ఆఫ్ చేయండి: వెంటనే మీ ఫోన్లోని ఇంటర్నెట్ డేటా (వై-ఫై /మొబైల్ డేటా)ను ఆఫ్ చేయండి.యాప్‌ను అన్ఇన్‌స్టాల్ చేయండి: సెట్టింగ్స్‌లోని 'యాప్స్' (అప్స్) విభాగంలోకి వెళ్లి, అనుమానాస్పదంగా ఉన్న ఆ ఏపీకే యాప్‌ను వెంటనే అన్ఇన్‌స్టాల్ చేయండి.




యాంటీ వైరస్‌తో స్కాన్ చేయండి: మంచి యాంటీ వైరస్ యాప్‌ను ఉపయోగించి ఫోన్‌ను పూర్తిగా ఫుల్ స్కాన్ చేయాలి.పాస్‌వర్డ్‌లు మార్చండి: మీ బ్యాంకింగ్ యాప్‌లు, సామాజిక మాధ్యమాల (సోషల్ మీడియా) ఖాతాలు, ఈ-మెయిల్ ఖాతాల పాస్‌వర్డ్‌లను తక్షణమే మార్చండి.అనుమానాస్పద యాక్టివిటీని తనిఖీ చేయండి: మీ మెసేజ్‌లు, కాల్ లాగ్, బ్యాంక్ లావాదేవీలు, ఈ-మెయిల్ లాగిన్లలో ఏదైనా అనుమానాస్పద కార్యకలాపం (సూస్పైసీవ్ ఆక్టివిటీ) ఉందేమో పరిశీలించండి.సేఫ్ మోడ్: ఒకవేళ మాల్వేర్ యాప్ (మాల్వేర్ అప్) అన్ఇన్‌స్టాల్ అవ్వకపోతే, ఫోన్‌ను సేఫ్ మోడ్‌లో రీస్టార్ట్ చేసి మళ్లీ అన్ఇన్‌స్టాల్ చేయడానికి ప్రయత్నించాలి.ఫ్యాక్టరీ రీసెట్: ఫోన్లో ఇంకా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే, డాటాను బ్యాకప్ తీసుకుని, ఫ్యాక్టరీ రీసెట్ చేయడం ఉత్తమం.ఫిర్యాదు చేయండి: ఏదైనా మోసం జరిగినట్లు నిర్ధారణ అయితే, వెంటనే బ్యాంకు ఖాతాను స్తంభింపజేయాలి మరియు 1930కి ఫోన్ చేసి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలి.

## రాష్ట్ర స్థాయి అండర్-17 క్రీడా రెజ్లింగ్ పోటీలో బంగారు పతాకాన్ని సాధించిన మల్తూమ్‌కార్ చరణ్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః జియాగూడకు చెందిన మల్తూంకార్ నాగేష్ పోతరాజు గురుస్వామి కుమారుడు,ముస్తయిద్‌పురా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో చదువుతున్న మల్తూంకార్ చరణ్ రెడ్‌హిల్స్‌లోని బల్దియా స్పోర్ట్స్ గ్రౌండ్స్‌లో ఆదివారం చివరి రోజున జరిగిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర స్థాయిఅండర్-17 పోటీల్లో ఎం. చరణ్ బంగారు పతాకాన్ని సాధించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు,రెజ్లింగ్ క్రీడాకారులు,జియాగూడకు చెందిన పలువురు ఎం. చరణ్‌ను ఘనంగా సత్కరించి,అభినందించారు. ఈ సందర్భంగా ఎం. చరణ్ మాట్లాడుతూ అండర్-17 క్రీడా రెజ్లింగ్ పోటీలో తాను బంగారు పతాకాన్ని సాధించినందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందని,రాష్ట్ర స్థాయిలో బంగారు పతకాన్ని సాధించమేగాక, జాతీయ స్థాయి క్రీడా పోటీలో పాల్గొనేందుకు ఏంపిక కావడం తనకు ఆనందానికి గురిచేందన్నారు. తాను ఈ పోటీలో బంగారు పతకాన్ని సాధించడంలో ఎంతో సహకరించిన రహీంపురా సెంటర్ ముఖ్య కోచ్‌లు అయిన విష్ణు,శివ కోచ్‌లు అందించిన సహకారం ఏప్పటికి మర్చిపోనని,వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. అదేవిధంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మేడంగార్కికూడ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎం. చరణ్ తెలిపారు.

## శ్రీరామ్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల కమిటీ నియామకం

కొండాపూర్,మేజర్ న్యూస్ : కొండాపూర్ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం గడువు ముగియడంతో, నూతన సంక్షేమ సంఘం కమిటీ సభ్యులను ఎన్నుకునేందుకు ఎన్నికలు నిర్వహించడానికి అడక్ కమిటీ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో, ఎన్నికలను పారదర్శకంగా సక్రమంగా నిర్వహించేందుకు ప్రత్యేకంగా ఎన్నికల నిర్వహణ కమిటీను ఏర్పాటు చేసినట్లు గౌరవ అధ్యక్షులు షేక్ చాంద్ పాషా తెలిపారు.ఈ కమిటీలో ఎస్పీ కాసిం పీరా, వై. లక్ష్మణరావు, పి. యాదిరెడ్డి, బి. సుమన్ కుమార్, వి. శ్రీరాములు, పి. ధనుంజయ్, పి. వెంకట్ సభ్యులుగా నియమితులయ్యారు. ఈ నియామకాలు మాజీ అధ్యక్షులు శ్రీ బలరాం యాదవ్, శివకుమార్ యాదవ్ సమక్షంలో నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు షేక్ చాంద్ పాషా మాట్లాడుతూ శ్రీరామ్ నగర్ కాలనీ వాసులందరూ పై ఎన్నికల కమిటీకి పూర్తి గా సహకరించాలని, కమిటీ సభ్యులు లేదా వారి ప్రతినిధులు మీ వద్దకు వచ్చి నప్పుడు మీ వివరాలు అందించి ఓనర్ ఐడి కార్డ్ పొందాలని కోరా రు.అదనంగా, కాలనీలోని ప్రధాన సమస్యలను గుర్తించి మౌలిక వసతుల అభి వృద్ధికి అందరూ కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొత్తగా ఎన్నుకున్న అభ్యర్థులు స్వలాభానికి తావు ఇవ్వకుండా, కాలనీ అభివృద్ధి కోసం కృషి చేసే వ్యక్తులు కావాలని, అలాంటి వారికి ప్రాధాన్యత ఇస్తామని ఆయన పేర్కొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి ప్రత్యేకంగా కౌన్సిలింగ్‌ను నిర్వహించిన నగర ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ డి. జోయల్ డేవీస్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోషామహల్‌లోని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ప్రాంగణంలో సోమవారం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారినుద్దేశించి నగర ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ డి. జోయల్ డేవీస్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో అధికంగా 20నుంచి 35సంవత్సరాల వయస్సుగల యువకులే మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ తమ పోలీసులకు పట్టుబడుతున్నారని ఆయన చెప్పారు. మద్యం సేవించి,డ్రైవింగ్ చేయడం మంచిదికాదని,మద్యం సేవించి డ్రైవింగ్ చేయడంవల్లనే అధికంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. యువకులు మద్యం సేవించి, డ్రైవింద్ చేయవద్దని,వీటికి పూర్తిగా దూరం ఉండాలని, మద్యం సేవించి రోడ్డు ప్రమాదాలను కొనితెచ్చుకోవద్దని,కుటుంబాలను ఇబ్బందులకు పాలుచేయవద్దంటూ ప్రత్యేకంగా జాయింట్ కమీషనర్ వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, తగిన హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డి.సి.పి.-3 ఆర్.వేంకటేశ్వర్లు, ఇనిస్టిట్యూట్ సిబ్బందితోపాటు 600 మంది డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన సభ్యులు పాల్గొన్నారు.

## సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి

### చందానగర్ సర్కిల్ కార్యాలయంలో వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల ధర్నా




చందానగర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి చందానగర్ సర్కిల్%-%21 కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐటీయూసీ నాయకులు రామకృష్ణ, చందు యాదవ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల శ్రమకు తగిన విధంగా వేతనాలు అందకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు.వారు కార్మికుల కోసం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కనీసం ?26,000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు కార్మికులను మోసగించాయని, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం నెరవేర్చాలని కోరారు. అదేవిధంగా ప్రతి మున్సిపల్ కార్మిక కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా నాయకులు చందు యాదవ్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సంవత్సరానికి 15 రోజుల క్యాజువల్ లీవ్, జాతీయ పండుగలకు సెలవులు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ ధర్నాలో ఏఐటీయూసీ నాయకులు కొమ్ము పరమేష్, జై శ్రీనివాస్, కొండలయ్య, మహేందర్, అంజి, బిక్షపతి, మధు, బాలకృష్ణ, మొగులమ్మ, ఏకలవ్య, లావణ్య, లతా, జయమ్మ, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్మికులు చందానగర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శశిరేఖ కు వినతి పత్రం అందజేశారు.



# మెగా రికార్డ్స్ వారి డాక్టర్ అబ్దుల్ కలాం ఎక్సలెన్సీ అవార్డ్స్




కూకట్ పల్లి, మేజర్ న్యూస్: కూకట్ పల్లి భారత వికాస్ పరిషత్ నందు వివిధ రంగాల్లో ప్రతిభ కనపరిచిన వారిని గుర్తించి డాక్టర్ అబ్దుల్ కలాం ఎక్సలెన్సీ అవార్డ్స్ ను ముఖ్యఅతిథి సముద్రాల వేణుగోపాలచారి, సభాధ్యక్షులు చిల్లా రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు . ఈ కార్యక్రమంలో అతిథులుగా సినీ ప్రొడ్యూసర్ మూసా ఆలీ ఖాన్, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, విద్యుత్ శాఖ నరహరి రిటైర్డ్ డిఆర్డిఓ ఉద్యోగి, అనురాధ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు, పొలిటికల్ కార్టూనిస్ట్ నారు, పాల్గొన్నారు. అవార్డు గ్రహీతలుగా సిహెచ్ శ్రీనివాస్ శర్మ, నాయుడు గోపాలకృష్ణ, బండారి గణేష్, రాజిరెడ్డి బొమ్మనపల్లి, బండి రాములు, సత్య ఆర్ట్స్ అకాడమీ రోజా అక్షయ్ కుమారి, ఓంకల శివలీల, కేత హరిప్రియ, నాట్య సంధ్య అకాడమీ శ్రీమతి సంధ్యా కార్తీక్, అనురాధ, దైదా పద్మారెడ్డి, తూముల శ్రీనివాస్, నరహరి, ఎస్.కె మాజిద్, కాసుల పద్మావతి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి వేణుగోపాల్ చారి మాట్లాడుతూ డాక్టర్ అబ్దుల్ కలాం చిన్ననాటి నుండి చాలా కష్టపడి చదువుకొని చాలా గొప్ప పేరు తెచ్చుకొని దేశానికి ఆదర్శం గా నిలిచారని, నేటి సమాజంలో సోషల్ మీడియా ప్రసార మాధ్యమాలను సరియైన పద్ధతిలో మంచి పనులకు మాత్రమే ఉపయోగించుకోవాలని, అదే అబ్దుల్ కలాం చేసి ఉన్నతం గా నిలిచారు అని గుర్తు చేశారు, సభాధ్యక్షులు చిల్లా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ ఉన్నతమైన వ్యక్తి డాక్టర్ అబ్దుల్ కలాం అవార్డు అందుకోవటం గొప్ప విషయం అంటూ అవార్డు అందుకున్న వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్ మూసా అలీ ఖాన్ మాట్లాడుతూ మెగా రికార్డ్స్ వారు వివిధ రంగాల్లో ప్రతిభ కలిగిన వారిని గుర్తించి ప్రతిభా పురస్కారం ఇవ్వటం మంచి విషయం అంటూ అభినందించారు. ఈ కార్యక్రమంలో సంధ్య కూచిపూడి అకాడమీ నుంచి కూచిపూడి నృత్య ప్రదర్శన, బండి రాములు యోగ విన్యాసాలు , ప్రేక్షకులను అలరించాయి

## నిలోఫర్ ఆసుపత్రిలో వరల్డ్ యాంటీమైక్రోబియల్ అవేర్‌నెస్ వీక్ కార్యక్రమంలో పాల్గొన్న డి.ఎం.ఈ. డా. నరేందర్‌కుమార్






అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః ప్రతి ఏటా నిర్వహించే వరల్డ్ యాంటీమైక్రోబియల్ అవేర్‌నెస్ వీక్‌ను పురస్కరించుకుని సోమవారం నిలోఫర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా గత వారం రోజులుగా ఆసుపత్రికి వచ్చే రోగులకు, రోగుల సహాయకులకు ,భారతీయుల్లో 83శాతం మంది ప్రస్తుతం యాంటీ బయోటిక్‌కు ప్రతిఘటన కలిగిన బ్యాక్టీరియా రక్తంలో లేదా ఇంతర స్థలాల్లో కలిగి ఉన్నారని వైద్య సిబ్బంది నిర్వహించిన పరీక్షల్లో తేలింది. పశువుల్లో,పెంపుడు జంతువుల్లో,వ్యవసాయంలో యాంటీబయోటిక్స్ ఏక్కువగా వాడడంవల్ల ఈ సమస్యల మరింత పెరిగే అవకాశం ఉందని,ఇష్టానుసారంగా యాంటి బయోటిక్స్‌ను వాడడంవల్ల ఓవర్ ది కౌంటర్ యాంటీబయోటిక్స్ విక్రయాలవల్ల కలిగే నష్టాలపై ఆసుపత్రి ప్రాంగణంలో ప్రత్యేకంగా ర్యాలీ నిర్వహించి పోస్టర్లద్వారా అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఏడ్యుకేషన్ డా. నరేందర్‌కుమార్ పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు డి.ఎం.ఈ. ప్రత్యేకంగా హెల్త్ కేర్ వర్కర్స్ ప్రత్యేకంగా పోస్టర్ మేకింగ్,క్విజ్,వ్యాస రచన,ముగ్గుల పోటీలను ప్రత్యేకంగా తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. విజయ్‌కుమార్,సి.ఎస్.ఆర్.ఎం.ఓ. డా. నాగజ్యోతి ఆధ్వర్యంలో డిపార్టుమెంట్ ఆఫ్ మైక్రోబయోలాజీ ప్రొ. డా.జె.కె. సురేఖ,డా.బి. సుజాత,డా. ఎన్. ప్రత్యుష,ఐ.సి.యెన్‌లు,డాక్టర్లు,నర్సులు,శానిటేషన్ వర్కర్లు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్ధరాత్రి పెట్రోలింగ్ వాహనంలో రౌడీషీటర్ల ఇళ్ళను సందర్శించిన నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనార్

### లంగర్‌హౌజ్-టోలిచౌకీల్లో అర్ధరాత్రి సి.పి. సజ్జనార్ ఆకస్మిక పర్యటన.....





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ఆదివారం అర్ధరాత్రి స్వయంగా తన వాహనంలో లంగర్‌హౌజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎం.డి.లైన్స్,ఆషాంనగర్,డిఫెన్స్ కాలనీలోగల రౌడీషీటర్ల ఇళ్ళకు నేరుగా వెళ్ళి,వారి ఇంట్లో ఉన్న రౌడీషీటర్లను నిద్రలేపి,వారి నేర చరిత్ర,ప్రస్తుత జీవనశైలి,ఉపాధి పరిస్థితులు, సామాజీక వ్యవహార దోరణులపై తగిన ఆరా తీశారు. రౌడీషీటర్లు తిరిగి నేరాలవైపు అడుగులువేస్తే కఠిన చర్యలు తప్పవని,నేర ప్రవత్తి వీడి,సన్మార్గంలో పయనించాలని వారికి ఆయన ప్రత్యేకంగా హితవు పలికారు. ఆదివారం అర్ధరాత్రి సౌత్ వెస్ట్ జోన్‌లో నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ఆకస్మికం పర్యటన చేశారు. ఈ పర్యటను అర్ధరాత్రి 12.00 గంటలనుంచి సోమవారం తెల్లవారు జామున 3.00 గంటలవరకు లంగర్‌హౌజ్,టోలిచౌకి పోలీస్ స్టేషన్ల పరిధిలోని రహదారులు,కీలక ప్రాంతాలు,సున్నీ తమైన పాయింట్లనుకూడ ప్రత్యేక్షంగా పరిశీలించారు. టోలిచౌకి పరిధిలో రాత్రిపూట తెరిచి ఉన్న హోటల్లు,దుకాణాలు,ఇతర వ్యాపార సంస్థలోకి వెళ్ళి,నిబంధనలకు విరుద్ధంగా రాత్రి వేళల్లో షాపులు తెరిచి ఉంచితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన వ్యాపారులను హెచ్చరించారు. పెట్రోలింగ సిబ్బంది ఎంత మేర అప్రమత్తంగా ఉన్నారో, రాత్రి వేళల్లో భద్రతకోసం ఏలాంటి చర్యలు చేపడుతున్నారు అనే అంశాలపై క్షేత్రస్థాయిలో నేరుగా ఆరా తీశారు. విధుల్లో ఉన్న కానిస్టేబుళ్ళు,అధికారులను స్వయంగా కలుసుకుని,గస్తీ పాయింట్లు, స్పందన వేగం,సమస్యల పరిష్కారంపై పూర్తి వివరానలు అడిగితెలుసుకున్నారు. అనంతరం సి.పి. సజ్జనర్ టోలిచౌకి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి,స్టేషన్ జనరల్ డైరీ,రాత్రి చేసిన ఎంట్రీలు,డ్యూటీలో ఉన్న సిబ్బంది హాజరు వివరాలు,వారికి అప్పగించిన బాధ్యతలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సి.పి. సజ్జనర్ మాట్లాడుతూ రాత్రి వేళల్లో పోలిసింగ్‌ను మరింత బలోపేతం చేయడంతోపాటు క్షేత్రస్థాయిలో సిబ్బంది ఏలా స్పందిస్తున్నారనన్న విషయాన్ని ప్రత్యేక్షంగా పరిశీలించేందుకు ఆకస్మిక పర్యటనలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. పీపుల్స్ వెల్ఫేర్ పోలిసింగ్‌లో భాగంగా చేపడుతున్న ఈ పర్యటనలు సిబ్బంది బాధ్యత భావాన్ని పెంపొందించడమే గాకుండా సేవల నాణ్యతను మెరుగుపరుస్తాయన్నారు. విజిబుల్ పోలిసింగ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని సిబ్బందికి ఆయన సూచించారు. నగరంలో నేరాలపై కఠినమైన పర్యవేక్షణ కొనసాగుతున్నట్లు, హైదరాబాద్ నగర భద్రతకోసం పోలీసులు ఏల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి సమస్యకు వెంటనే స్పందిచే విధంగా బృందాలు సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆయన ఆదేశించారు.

## చందానగర్‌లో జీవీఆర్ స్కూల్స్ స్పోర్ట్స్ మీట్-2025 ప్రారంభం






హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ స్టేడియంలో జీవీఆర్ గ్లోబల్ ఎరు డైట్ స్కూల్, రిడ్జ్ బోర్డు స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్- 2025 కార్యక్రమాన్ని సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి, జీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ భీష్మ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అరెకపూడి గాంధీ మాట్లాడుతూ పిల్లలలో దాగిన సృజనాత్మకతను బయటకి వెలికి తీయడానికి ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. పిల్లలకు చదువుతో పాటు క్రీడలు ఎంతగానో ముఖ్యం అని అన్నారు. క్రీడలతో శారీరక శ్రమతోపాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని, పిల్లలు చదువులతోపాటు క్రీడలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. అప్పుడే భావి పౌరులుగా దేశానికి సేవలు అందిస్తారని, తల్లిదండ్రులకు, దేశానికి మంచి సేవలు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నరేందర్ బల్లా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామాభివృద్ధి

### -ముడిమ్యాల సోసైటి చైర్మెన్ ప్రతాప్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 24)ః ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ డ అన్నారు. ముడిమ్యాల గ్రామం నుండి మల్కాపూర్ వరకు రూ.3కోట్ల70లక్షలతో బీటీ రోడ్డు పనులను సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వంలో రోడ్ల అభివృద్ధికి అధిక నిధులు మంజూరవుతున్నాయని, ఎమ్మెల్యే కాలె యాదయ్య చొరవతో గ్రామాభివృద్ధికి ఆహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముడిమ్యాల-మల్కాపూర్ రోడ్డు పూర్తయితే రెండు గ్రామాల ప్రజలకు రాకపోకలు సాగించేందుకు సూలువుగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో డీఈ గణేష్, ఏఈ ప్రభాకర్, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, హరికిషన్‌రెడ్డి, మాజీ ఎంపిటీసీలు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, బూర్ల సాయినాథ్‌గౌడ్, మైనార్టీ అధ్యక్షులు వాజిద్, నాయకులు గోనె సుదర్శన్‌రెడ్డి, గోనె గోపాల్‌రెడ్డి, గోనె గోవర్ధన్‌రెడ్డి, గోనె జంగారెడ్డి, గోనె దినేష్, పడాల శ్రీనివాస్, అనిఫ్, ఖాజామియా, మహేందర్, మల్లేష్, శ్రీరాం తదితరులు ఉన్నారు.

## దేశాన్ని ఏకం చేసిన గేయం వందేమాతర గీతం

### బీజేపీ మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్( నవంబర్ 24):భారత దేశ స్వాతంత్ర్య పోరాటోద్యమంలో వందేమాతర గీతానికి ఒక సుస్పష్టమైన ప్రత్యేక స్థానం సంపాదించుకుని దేశ ప్రజలను ఏకం చేసిందని మండల బీజేపీ అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి అన్నారు.వందేమాతం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని నోబుల్ హైస్కూల్ విద్యార్థులతో వందేమాతం గీతం ఆలపించడం జరిగింది.కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ బైరు కొండల్‌రెడ్డి,రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చ ఉపాధ్యాక్షులు ఎగ్గిడి సత్తయ్య, నాయకులు పాల్గొని మాట్లాడుతూ...వందేమాతర గీతానికి 150 సంవత్సరాలు పూర్తి అయిన అదేస్ఫూర్తిని యువతలో శక్తి నింపిందని అన్నారు. జాతీయాభావాలను బలోపేతం చేయడానికి బీజేపీ ప్రతిష్టాత్మకంగా జాతీయ గీతం ఆలపించడానికి పిలుపు నిచ్చిందని అన్నారు.విద్యార్థులు మన దేశ సంస్కృతి సంప్రదాయాలకు పెట్టిన పేరుగా పేరు ప్రతిష్టతలు తీసకరావాలని, దేశ ఔనత్యాన్ని పెంపిందిస్తుంది. కార్యక్రమంలోబీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గౌర ప్రభాకర్,మండల ఉపపాధ్యక్షుడు ఇంద్రకంటి రవీందర్ గౌడ్,ముచ్చర్ల ఎంపీటీసీ బక్క మల్లేష్, యువమోర్చ నాయకులు తాళ్ళ సురదర్శన్, సాయి పాల్గొన్నారు.

# కోకాపేట్ గరిష్ట ధర ఎకరాకు 137.25 కోట్లు

▶▶ రికార్డులు బద్దలు కొట్టిన హెచ్ఎండిఏ ▶▶ నియోపోలీస్ ధరలు - ఎకరాకు ఏకంగా ?137.25 కోట్లు ▶▶ కేవలం రెండు ప్లాట్లకే సర్కార్ ఖజానాకు ? 1,356 కోట్ల ఆదాయం ▶▶ రెండేళ్లలో రెట్టింపైన భూమి విలువ.. దేశం చూపు ఇప్పుడు హైదరాబాద్ వైపే ▶▶ హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ వెల్లడి





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): దేశంలోని మెట్రో నగరాల రియల్ ఎస్టేట్ మార్కెట్లు స్తబ్దంగా ఉన్నాయేమో కానీ, హైదరాబాద్.. అందునా 'నియోపోలిస్' (కోకాపేట) వేగం మాత్రం జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తోంది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (HMDA) తాజాగా నిర్వహించిన ఈ-వేలం పాటలు పాత రికార్డులను తుడిచిపెట్టేశాయి. "హైదరాబాద్‌లో ఇంకా బూమ్ ఉందా?" అని అనుమానించిన వారికి ఈ ఫలితాలు దిమ్మతిరిగే సమాధానం చెప్పాయి.

**ఆకాశమే హద్దుగా..**

సోమవారం జరిగిన వేలంలో ధరలు చుక్కలనంటాయి. 2023లో నియోపోలిస్‌లో ఎకరం సగటు ధర ?73 కోట్లు ఉండగా, కేవలం రెండేళ్లలో అది 87 శాతం పెరిగి, ఇప్పుడు ?137 కోట్లను దాటడం విశేషం. ఇది కేవలం భూమి ధర పెరుగుదల మాత్రమే కాదు, హైదరాబాద్ వెస్ట్ జోన్ (West Zone) మీద ఇన్వెస్టర్లకు ఉన్న అచంచలమైన నమ్మకానికి నిదర్శనం.

**నువ్వా-నేనా అన్నట్టుగా పోటీ..**

ఉదయం 11 గంటలకు ఎం ఎస్ టి సి పోర్టల్‌లో మొదలైన ఈ-వేలం.. మధ్యాహ్నం 2 గంటలకే ముగియాల్సి ఉంది. కానీ బడా డెవలపర్ల మధ్య పోటీ ఎంత తీవ్రంగా ఉందంటే, సమయం ముగిసినా బిడ్లు ఆగలేదు. సాయంత్రం 4 గంటల వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో చివరకు రెండు సంస్థలు విజేతలుగా నిలిచాయి.

**విజేతలు వీరే:**

ప్లాట్ నం. 18 (5.31 ఎకరాలు): అత్యధిక ధర పలికిన ప్లాట్ ఇదే. ఎంఎస్ఎన్ అర్బన్ వెంచర్స్ ఎల్ ఎల్ పి దీనిని ఎకరాకు ?137.25 కోట్లు వెచ్చించి సొంతం చేసుకుంది.

ప్లాట్ నం. 17 (4.59 ఎకరాలు): దీనిని వజ్రా హౌసింగ్ ప్రాజెక్ట్స్ ఎల్ ఎల్ పి ఎకరాకు ?136.50 కోట్లు పెట్టి దక్కించుకుంది. కేవలం ఈ రెండు ముక్కల అమ్మకం ద్వారానే తెలంగాణ ప్రభుత్వానికి ?1,356 కోట్ల భారీ ఆదాయం సమకూరింది.

**వ్యూహం ఫలించింది:**

వేలానికి ముందు కుష్మన్ వేక్ఫీల్డ్ సంస్థ ద్వారా హెచ్ఎండిఏ చేసిన మార్కెటింగ్, ఇన్వెస్టర్ సమావేశాలు సత్ఫలితాలనిచ్చాయి. పారదర్శకత, భవిష్యత్తులో నియోపోలిస్ స్కైలైన్ ఎలా ఉండబోతోందన్న స్పష్టతను ఇవ్వడం వల్ల బిడ్డర్లు వెనుకాడకుండా కోట్లు కుమ్మరించారు.

**రాబోయే రోజుల్లో మరింత రసవత్తరంగా..**

ఇది కేవలం ఆరంభం మాత్రమే. ఈ రికార్డు స్థాయి బిడ్లతో నవంబర్ 28, డిసెంబర్ 3, డిసెంబర్ 5 తేదీల్లో జరగబోయే తదుపరి దశ వేలంపాటలపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. గోల్డెన్ మైల్ (Golden Mile) వేలం కూడా దీనికి తోడైతే, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ చరిత్రలో 2025 ఒక మైలురాయిగా నిలిచిపోవడం ఖాయం.

# సంక్షేమ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యం

## ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

★ మండల కేంద్రంలో ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 24) : సంక్షేమ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మహిళలకు ఇందిరా మహిళాశక్తి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందేలా చూడాలని అధికారులకు సూచించారు. మహిళలను కోటీశ్వరులను చేయాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పావలా వడ్డీకే రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మండలంలోని 247 మహిళా సంఘాలకి రూ. 14,44,45 లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మెన్ గురునాథ్ రెడ్డి, మంచాల పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, ఎంపీడీవో బాలశంకర్, తహసీల్దార్ ఎంవివి ప్రసాద్, ఏపీఎం శేఖర్, మండల మహిళా సమాఖ్య అద్యక్షురాలు లక్మలత, నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎద్మ నరేందర్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ జెనిగె వెంకటేష్, మాజీ ఎంపీపీ గుండెమోని జయమ్మ, నాయకులు రమాకాంత్ రెడ్డి, గుడిమల్ల చంద్రయ్య, ప్రేమాకర్ రెడ్డి, మంథని శివ యాదవ్, కసరమోని రాజేష్ యాదవ్, సీసీ కృష్ణ, వివోఏలు, వివిధ గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా ముందడుగు

- ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఘట్‌కేసర్ రూరల్ మేజర్ న్యూస్ (నవంబర్ 24) : రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత తెలంగాణగా నిర్మించేందుకు ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని ఎమ్మెల్సీ, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లిలోని మందడి సురేందర్ రెడ్డి నగర్ కాలనీలో సోమవారం ఆయన డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్‌తో కలిసి నూతనంగా ఏర్పాటు చేసిన కాప్రా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 14 కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అబ్కారీ శాఖను బలోపేతం చేసే క్రమంలో కొత్త స్టేషన్ లకు స్థలాల కేటాయింపు, భవనాల నిర్మాణం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నివేదిస్తామని చెప్పారు. డ్రగ్స్ ముఠాలను సమూలంగా నిర్మూలించేందుకు ఎక్సైజ్ వ్యవస్థను మరింత శక్తివంతం చేయాలని సూచించారు. కల్తీ మద్యం, అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, బీ-బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, ఎక్సైజ్ సీఐ జూపల్లి రవి, నాయకులు ముల్లి జంగయ్య యాదవ్, బద్దం గోపాల్ రెడ్డి, బొక్క ప్రభాకర్ రెడ్డి, బద్దం కుమార్, అంజి రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ అడుగుజాడలో నడవాలి

## ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి




వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్24)ః యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ అడుగుజాడల్లో నడవాలని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150వ జయంతి సందర్భంగా, కేంద్ర ప్రభుత్వ మేరా యువ భారత్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ లెవల్ యూనిటీ మార్చ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ కార్యక్రమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నేటి యువతకు సర్దార్ పై అవగాహన లేకుండా పోతుందని అన్నారు. ఈ కార్యక్రమాలతో నిజమైన గుర్తింపు వస్తుందని తెలిపారు. తను భారత దేశ ఐఖ్యత కొరకు పాటు పడటం జరిగిందన్నారు. తనకు గుండె ఆపరేషన్ అయిన తర్వాత మొదటి సారిగా వికారాబాద్‌కు రావడం జరిగిందన్నారు. ఇప్పటి నుండి ప్రజలలో నిరంతరం ఉంటానని తెలిపారు. అయితే పార్లమెంట్ వచ్చే నెల 1 నుండి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కావడం జరుగుతుందని తెలిపారు. ఇంకా ఏమైనా వికారాబాద్ సమస్యలను పార్లమెంట్‌లో లేవనెత్తడానికి ఏమైనా ఉంటే తమ కార్యాలయంలో తెలుపాలని తెలిపారు. అదేవిధంగా వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీ నాయకులు బలంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ ప్రహ్లాద్‌రావు, పార్టీ నాయకులు వడ్ల నందు, స్థానిక బీజేపి నా

# మహిళల అభ్యున్నతికి సీఎం కృషి : ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 24)ః మహిళల అభ్యున్నతికి సీఎం రేవంత్‌రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. సోమవారం చేవెళ్ల ఎంపీడీవో కార్యాలయంలో మహిళ సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజాపాలనలో మహిళలకు సీఎం రేవంత్‌రెడ్డి అధిక ప్రాధ్యాన్నత ఇస్తున్నారన్నారు.కోటి మంది మహిళలను కోటిశ్వరులు చేయాలన్నదే సీఎం లక్ష్యమన్నారు. ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తామని చెప్పారు. తెలంగాణ ఆడబిడ్డలకు చీర, సారె సంప్రదాయమని, మహిళలను గౌరవించేలా సీఎం రేవంత్‌రెడ్డి చీరల కార్యక్రమం చేపట్టారన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు వడ్డీలేని రుణాలు అందించారని తెలిపారు. త్వరలో మహిళలకు రూ.2500 పంపిణీ కార్యక్రమం కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని రామన్నగూడలో పోతిరెడ్డి అనిత, నాగరాజు నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో హిమబిందు, చేవెళ్ల, ముడిమ్యాల సొసైటీ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ పెంటయ్యగౌడ్, బ్యాగరి రాములు, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, పెద్దోళ్ల ప్రభాకర్, గుడిమల్కాపూర్ మార్కెట్‌కమిటీ డైరెక్టర్ పాండుయాదవ్, మాజీ సర్పంచులు లావణ్యశంకర్, రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, పడాల ప్రభాకర్, జనార్దన్‌రెడ్డి, జహంగీర్, నర్సింలు, బీమయ్య, మండల యూత్ అధ్యక్షులు కార్తీక్‌రెడ్డి, మాజీ యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, నాయకులు జగన్‌గౌడ్, నర్సింలు, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.